


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 28-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 198 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# కుల రాజకీయాల్లోకి లాగొద్దు



## విపక్షనేతలకు సూచన
## భారతదేశమే నా కుటుంబం
## ప్రధాని నరేంద్ర మోదీ

లక్నో: కుల రాజకీయాల్లోకి తనను లాగొద్దని సమాజ్‌వాది, బహుజన్ సమాజ్‌వాది, కాంగ్రెస్ పార్టీ నేతలకు ప్రధాని నరేంద్రమోదీ విజ్ఞప్తి చేశారు. ఉత్తర్రపదేశ్‌లోని కన్నౌజ్ ప్రాంతంలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మీకు చేతులు ఎత్తి నమస్కరిస్తాను దయచేసి కుల రాజకీయాల్లోకి నన్ను లాగొద్దు. 130కోట్ల మంది జనాభా ఉన్న భారతదేశమే నా కుంటుంబం. అని ప్రధాని వ్యాఖ్యానించారు. తన కులం గురించి తాను ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన అన్నారు. విపక్ష నేతలు తరువాయి 2లో..

## కేసీఆర్‌కు శ్రీచరణుల ఆశీస్సులు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ శనివారం విశాఖ శారద పీఠాధిపతి శ్రీ స్వరూపానంద స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. గతంలో విశాఖ శారదా పీఠంలో రాజ్యశ్యామల విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి సీఎం కేసీఆర్ హాజరు కాలేకపోయారు. ఈ నేపథ్యంలో ఫిల్మ్ నగర్‌కు విచ్చేసిన స్వరూపనందనను సీఎం కేసీఆర్ కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య ఆధ్యాత్మిక... రాజకీయాంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. జూన్ 15నుంచి మూడు రోజులపాటు విజయవాడలో ఉత్తరాధికారి బాధ్యతల స్వీకారోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపిన స్వామిజీ, ఈ కార్యక్రమానికి రావాలని కేసీఆర్‌ను ఆహ్వానించారు.

## కొత్త రూ.20 నోటు

### నమూనా విడుదల చేసిన ఆర్బీఐ





దిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో కొత్త రూ.20 నోట్లను విడుదల చేయనుంది. మహాత్మా గాంధీ సిరీస్‌లో

## తుపానుగా మారిన తీవ్ర వాయుగుండం

### దక్షిణకోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుపానుగా మారింది. దీనికి ఫణిగా నామకరణం చేశారు. శ్రీహరికోటకు అగ్నేయ దిశలో 1423 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 1460 కిలోమీటర్ల తూర్పు దిశగా తుపాను కేంద్రీకృతమైనట్లు వాతావరణ శాఖ అధికారులు గుర్తించారు. తీరంవైపు 45 కిలో మీటర్ల వేగంతో కదులుతున్నట్లు వెల్లడించారు.



## భారీగా మాదకద్రవ్యాల పట్టివేత



హైదరాబాద్: నగరంలోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా మాదకద్రవ్యాలను పోలీసులు పట్టుకున్నారు. పెద్ద మొత్తంలో కొకైన్, ఇతర డ్రగ్స్‌ను టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సీజ్ చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ అంజనీ కుమార్ మీడియాకు వెల్లడించారు. తరువాయి 2లో..



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ సోదరుడి కుమార్తె వివాహానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. బొత్స సోదరుడు, గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య కుమార్తె యామిని వివాహం విశాఖకు చెందిన రవితేజతో జరిగింది. రుషికొండలోని సాయిప్రియా రిసార్ట్స్‌లో జరిగిన ఈ వేడుకకు వైఎస్ జగన్ హాజరై నూతన జంటకు ఆశీస్సులు అందించారు.

## తెరాస అంటే..
## తిరుగులేని రాజకీయ శక్తి

- తెరాస 16 స్థానాల్లో గెలుస్తుందని ధీమా
- పార్టీ ఆవిర్భావ వేడుకల్లో కేటీఆర్

హైదరాబాద్ : తెరాస 18వ ఆవిర్భావ వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా జరిగాయి. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.. ఈ వేడుకల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులనుద్దేశించి ప్రసంగించారు. మే 23న వచ్చే ఫలితాల్లో తెరాస 16 స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో సైనికులుగా పనిచేసిన తెలంగాణవాదులందరికి శుభాకాంక్షలు. త్యాగాల పునాదుల తరువాయి 2లో..






## బీజేపీలో ఏడుగురు మాజీ సైనికాధికారులు



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల మధ్యలోనూ ప్రధాన పార్టీల్లో చేరికలు కొనసాగుతున్నాయి. ఏడుగురు మాజీ సైనిక అధికారులు శనివారం బీజేపీలో చేరారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమక్షంలో వీరు పార్టీలో చేరారు.

బీజేపీ ప్రధాన కార్యాలయంలో వీరికి నిర్మలా సీతారామన్ సాదర స్వాగతం పలికారు. లెఫ్టినెంట్ జనరల్ జేబీఎస్ యాదవ్, లెఫ్టినెంట్ జనరల్ ఆర్.ఎన్.సింగ్, లెఫ్టినెంట్ జనరల్ ఎస్కే పట్యాల్, లెఫ్టినెంట్ జనరల్ సునిత్ కుమార్, లెఫ్టినెంట్ జనరల్ నితిన్ కోహ్లి, కల్నల్ ఆర్.కె.త్రిపాఠి, వింగ్ కమాండర్ నవనీత్ మగాన్స్ బీజేపీలో చేరిన వారిలో ఉన్నారు. భారత సాయుధ దళాల్లో వీరు చేసిన సేవలను ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ కొనియాడారు.

## శ్రీలంకలో ముష్కరులపై భద్రతాబలగాల దాడి

కొలంబో: గత ఆదివారం ఈస్టర్ సందర్భంగా జరిగిన మారణహోమం మరవక ముందే శ్రీలంకలో శుక్రవారం మరోసారి మానవబాంబులు పేలాయి. ఉగ్రవాదులపై భద్రతాబలగాలు కాల్పులకు పాల్పడగా.. ముష్కరులు తరువాయి 2లో..



# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయి





మద్రిపాలెం : క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు, నగర తెలుగు యువత ఉపాధ్యాక్షులు సనపల వర్రపసాద్ అన్నారు. మాధవధార శ్రీ మా ధవ యువజన సమాజం 73వ వార్షికోత్సవం సందర్భంగా డివిల్బి గౌడ్నో క్రికెట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారత దేశంలో క్రికెట్ క్రీడకు ప్రత్యేక స్థాన ముందని అన్నారు. అటువంటి క్రికెట్ క్రీడాను శ్రీ మాధవ యువజన సమాజం నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. అదేవిధంగా క్రీడలు చిన్ననాటి నుండి అలవర్చుకోవాలని సూచించారు. అందుకు తల్లి దండ్రుల సహకారం పిల్లలకు ఎంతో అవసరమని అన్నారు. క్రీడలు పట్ల అసక్తిని పిల్లలు పెంపొం దించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాధవ యువజన సమా జం అధ్యక్షులు భగవతి శ్రీరామూర్తి, కర్రి రాజేష్‌బాబు, పప్పల వరహానరసింహ, నంబాళ్ళ ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంఘ ఎన్నికల షెడ్యూల్ విడుదల

విజయనగరం: (లీగల్) స్థానిక న్యాయవాదుల సంఘం ఎన్నికల షెడ్యూల్డ్ ఎన్నికల అధికారులు సిహెచ్.దామోదర్, బి.కార్తీక్ వి.సతీష్ విడుదల చేశారు. మార్చి నెలతోనే ప్రస్తుతం ఉన్న కార్యవర్గ గడువు ముగిసింది. 2019-20 సంవత్సరాలకు మే ఒకటవ తదేఈ నుండి 3వ తేదీ మద్యాహ్నం 3 గంటల్లోగా నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. అదే రోజు పరిశీలన జరుగుతుంది. 6వ తేదీన మద్యాహనం 3 గంటల్లోగా నామినేషన్ల ఉపసంహరణ, తదుపరి తుది జాబితా విడుదల చేస్తారు. మే 10వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అనంతరం ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి ఉంటుందని వారు తెలిపారు.

సభ్యులు వారి సభ్యత్వాలను ఈ నెల 30వ తదేఈ లోగా పునరుద్ధరించుకోవాలని తెలియజేశారు.



**అర్బన్-2 ప్రాజెక్టు మద్దిలపాలెంసెక్టారులో గల కెఆర్ఎం కాలనీ-1 అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ అభియాన్‌లో భాగంగా పోషణ దినం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ఆర్.సుబ్బలక్ష్మి పిల్లలలో ఆరోగ్యం మెరుగుపర్చేందుకు ఎటువంటి ఆహారం ఎంత మోతాదులో తీసుకోవాలి, వేసవికాలంలో పిల్లలు, గర్భినీలు, బాలింతలు చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.**

## అప్పన్న అన్నప్రసాదానికి లక్ష విరాళం



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నారసింహస్వామి వారికి విశాఖపట్నం పోర్టు స్టేడియం విద్యుత్ నగరానికి చెందిన పుల్లెల శ్రీనివాసరావు అనేదాత 1 లక్షా వెయ్యి న్నూట పదహారు రూపా యలను స్వామి వారి అన్న ప్రసాదానికి ముక్కోటి ఏకాదశి రోజున జరుపుటకు విరాళంగా అంద జేశారు. చెక్‌ను అప్పన్న ధర్శనం. అనం తరం ఆలయ ఏఈఓ ఆర్వీఎస్ ప్రసాద్ గారికి అందజేయటం జరిగింది.

### పెళ్లి వేడుకల్లో అశ్లీల నృత్యాలపై

## కేసు నమోదు చేసిన పోలీసులు



పెళ్లి వేడుకలో అశ్లీల నృత్యాలు నిర్వహించిన వేదిక

చోడవరం : మండలంలోని బెన్నవోలు గ్రామంలో గురువారం అర్ధరాత్రి నిర్వహిస్తున్న ఓ పెళ్లి వేడుకలో అశ్లీల నృత్యాలు నిర్వహించడంపై స్టేషన్ ఎస్సై రామక్రిష్ణ ఆధ్వర్యంలో దాడులు జరిపారు. ఈ దాడుల్లో పెళ్లి పెద్దలు, ట్రాక్టరు యాజమాని, మైకు సెట్టు యాజమాని, అమ్మాయిలను సప్లై చేసే మాధవిలపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలియజేసారు. పోలీసుల అనుమతుల్లేకుండా గ్రామాల్లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించేవారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని గ్రామస్థులకు హెచ్చిరించారు. పెళ్లి వేడుకల పేరిట ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. ఈ దాడుల్లో ఎస్సైతోబాటు సిబ్బంది పాల్గొన్నారు.

### మే 1న డా. పి.వి.జి రాజు

## పురస్కారాలు ప్రదానం




విజయనగరం : రాజకీయాలకు విలువలు నేర్పిన మహర్షి, ప్రజల మనిషి విజయనగర కడపట మహారాజు డాక్టర్ పి.వి.జి.రాజు పేరిట మే ఒకటవ తేదీన వివిధ రంగాలకు చెందిన లబ్ధప్రతిష్టులకు అవార్డులు ప్రదానం చేస్తున్నామని డాక్టర్ పి.వి.జి.రాజు కళావేదిక అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ తెలిపారు. శనివారం ఉదయం గురజాడ అప్పారావు గృహంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన అవార్డుగ్రహీతల పేర్లు ప్రకటించారు.

ఉత్తరాంధ్ర రాజకీయాల్లో కీలక నేత పి.వి.చలపతిరావు (విశాఖ)రెడ్డిసత్యనారాయణ(మాజీ మంత్రి మాడుగుల)డాక్టర్ కణితి విశ్వనాథం (మాజీ ఎం.పి) లతో పాటు వివిధరంగాలకు చెందిన మరో ఏడుగురుని ఎంపిక చేశా మన్నారు. వారిలో విలువైన ప్రాజక్టులకు ప్రణాళికలు రచించిన నీటిపారుదల శాఖ ఛీఫ్ ఇంజినీర్ ఎస్.సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటూరు సుభాష్ చంద్రబోస్, సమన్విత ఏజన్సీ అధిపతి గొలుగూరి నాగిరెడ్డి, చిన్నపిల్లల వైద్య నిపుణులు , సంఘ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, నటనారంగంలో ఎందరినో తీర్చిదిద్దిన డాక్టర్ వేమలి త్రినాధరావు, రాష్ట్రానికి వాలీ బాల్ క్రీడాకారులను అందించిన టి.భగవాన్‌దాసు, సాహిత్య రంగానికి సేవలందించిన యార్లగడ్డ బాబూరావులను సత్కరించ నున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం 1వ తేదీ హొటల్ మయూరులో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు కొత్త సునీల్, నేరెళ్ళ వెంకటరావు, బి.ఎ.రావు, హృషీ కేశం, దూసి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎఆర్ఎస్ఐ సన్యాసిరావు కుటుంబానికి చేయూత

**: జిల్లా అదనపు ఎస్పీఎం.నర్సింహారావు**



విజయనగరం: జిల్లా పోలీసుశాఖ ఆర్మ్‌డ్ రిజర్వు విభాగంలో ఎఆర్ఎస్ఐగా పనిచేయుచూ, అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందిన ఎఆర్ఎస్ఐ కుటుంబ సభ్యులకు అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు ఆర్థిక సహాయాన్ని అందించారు. జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో ఎఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ, అనారోగ్యంతో ఎఆర్ఎస్ఐ డి. సన్యాసిరావు 2019 జనవరి 1వ తేదీన మృతి చెందారు. జిల్లా పోలీసు కార్యాలయం నుండి రాష్ట్ర పోలీసు కార్యాలయంకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరపగా, వారి కుటుంబానికి 'భద్రత' నుండి ఎక్స్‌గ్రేషియాగా రూ॥ 4 లక్షలను మంజూరు చేసినట్లుగా అదనపు ఎస్పీ తెలిపారు.

సన్యాసిరావు భార్య లక్ష్మికు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎక్స్‌గ్రేషియా రూ॥ 4 లక్షలను జిల్లా అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎఆర్‌డిఎస్పీ ఎల్.శేషాద్రి, పి సూపరింటెండెంటు జగదీశ్వరరావు, ఆర్.ఐ శ్రీహరిరావు మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేని ఇసుక ట్రాక్టరును

## సీజ్ చేసిన పోలీసులు



జుత్తాడ వద్ద పోలీసులు పట్టుకున్న ఇసుక ట్రాక్టరు

చోడవరం : మండలంలోని జుత్తాడ గ్రామం వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా తరలించేందుకు సిద్దంగా ఉన్న ఇసుక ట్రాక్టరును శనివారం పోలీసులు పట్టుకున్నారు. జీవ నదులైన శారద, బొడ్డేరు, పెద్దేరు నదుల్లో అక్రమంగా ఇసుక తవ్వకాలు, తరలింపుపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచినట్లు స్టేషన్ హౌస్ అధికారి (ఎస్సై) రామక్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నదీపరివాహక ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు కారణంగా విలువైన, ప్రజోపయోగమైన కట్టడాలు, వంతెనలు శిధిలమవుతున్నాయన్నారు. అలాగే సకాలంలో వానలు కురవక పంట భూములు బీడు బూములుగా మారుతున్నాయని తెలిపారు. ప్రజలందరు ఇటువంటి విషయాలపై శ్రద్ధ ఉంచి, ఇసుక అక్రమ తవ్వకాలు నిరోధించడంలోను, ఇసుకాసులరులపై చర్యలు తీసుకునేందుకు పోలీసులకు సహకరించాలన్నారు. జుత్తాడలో జరిపిన దాడుల్లో ఎస్సైతోబాటు సిబ్బంది పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## కుల రాజకియాల్లోకి లాగొద్దు

విమర్శిండం వల్లే తన కులం గురించి దేశ ప్రజలకు తెలిసిందన్న ఆయన.. తన వెనుకబాటుతనం గురించి దేశ ప్రజలకు తెలియజేసినందుకు విపక్ష నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల వల్ల భారతదేశానికి ముప్పు ఉందని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ఉగ్రవాదులను నాశనం చేయడానికి ఎస్పీ-బీఎస్పీ వద్ద ఏమైనా ఉపాయం ఉందా? అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విపక్షనేతలు ఒక్కసారి కూడా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మాట్లాడలేదని విమర్శించిన ఆయన... తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా ప్రధాని పదవి కోసం కలలు కంటున్న నేతలు దేశ రక్షణ, జవాన్‌ల భద్రతకు సంబంధించిన హామీని మాత్రం ఇవ్వడం లేదని విమర్శించారు.

## తుపానుగా మారిన తీవ్ర వాయుగుండం

మరో 24 గంటల్లో పెనుతుపానుగా మారే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈనెల 30 నాటికి తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరానికి దగ్గరగా వచ్చే అవకాశముందని తెలిపారు. మరోవైపు తుపాను గమనాన్ని ఏపీలోని ఆర్టీజీఎస్, ఐఎండీ నిశితంగా గమనిస్తున్నాయి. తుపాను ప్రభావంతో రాగల 24 గంటల్లో తమిళనాడు, దక్షిణకోస్తాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

24 గంటల్లో తీవ్ర తుపానుగా..

ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం శ్రీలంక తీరానికి దగ్గరగా కదులుతోంది. శ్రీలంకలోని ట్రికోమాలీకు తూర్పు దిశగా 870 కిలోమీటర్లు, చెన్నైకి ఆగ్నేయ దిశగా 1210 కిలోమీటర్లు, మచిలీపట్నానికి దక్షిణ ఆగ్నేయ దిశగా 1500 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉంది. మరో 12 గంటల్లో తుపానుగా.. 24 గంటల్లో తీవ్ర తుపానుగా మారే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 30 నాటికి తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్రాకు దగ్గరగా వచ్చే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది.

## తెరాస అంటే.. తిరుగులేని రాజకీయ శక్తి

మీదనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతుందని.. ఆనాడు కేసీఆర్ మూడు పదవులకు రాజీనామా చేసి ఉద్యమంలో దిగారు. డిప్యూటీ స్పీకర్ పదవికి, శాసన సభ సభ్యత్యానికి, తెదేపా సభ్యత్వానికి రాజీనామా చేసి ఉద్యమానికి కేసీఆర్ పురుడు పోశారు. ఉద్యమం ప్రారంభించిన అనంతరం ఎత్తిన జెండాను దించితే రాళ్లతో కొట్టి చంపండని చెప్పిన ధైర్యం కేసీఆర్‌ది. ఉద్యమ తొలినాళ్లలో అన్ని ప్రతికూల పరిస్థితులే. 13 ఏళ్లు పోరాటం చేసి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేశారు. తక్కువ కాలంలోనే ప్రత్యేక రాష్ట్రం సాధించినందుకు కేసీఆర్‌ను నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ అభినందించారు. ఈ 18 ఏళ్లలో తిరుగులేని రాజకీయ శక్తిగా తెరాస ఎదిగింది అని కేటీఆర్ అన్నారు.

## కొత్త రూ.20 నోటు

ఈ నోట్లు ఆకుపచ్చ, పసుపు కలగలిసిన రంగులో ఉండనున్నట్లు ఆర్బీఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సంతకం ఉండే ఈ నోటు ముందు భాగంలో మహాత్మాగాంధీ బొమ్మ, పక్కనే దేవనాగరి లిపిలో రూ.20 అని రాసి ఉంటుంది. దీంతోపాటు అశోకుడి స్థూపం కూడా ఉంటుంది. ఇక నోటు వెనకభాగంలో ఎల్లోరా గుహల చిత్రంతోపాటు స్వచ్ఛ భారత్ లోగో, నినాదం ఉంటాయి. కొత్త నోట్లు వచ్చినప్పటికీ పాత రూ.20 నోట్లు చెల్లుబాటవుతాయని స్పష్టం చేసింది. కొత్త నోటుకు సంబంధించి నమూనాను ఆర్బీఐ విడుదల చేసింది. ఇప్పటికే రూ.10, రూ.100 విలువచేసే కొత్త నోట్లను ఆర్బీఐ విడుదల చేసిన విషయం తెలిసిందే.

## భారీగా మాదకద్రవ్యాల పట్టివేత

విదేశీయుడైన నిందితుడు గతంలో హైదరాబాద్‌లోని యాప్రాల్, మేడ్చల్, ఎల్బీనగర్ సహా గోవాలోనూ ఇలాంటి నేరాలకు పాల్పడ్డాడని వివరించారు. తాజాగా బంజారాహిల్స్‌లోని రోడ్ నెం.12లోని సయ్యద్‌నగర్‌లో ఉంటున్న ఇతడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పక్కాగా మాటు వేసి పట్టుకున్నారని సీపీ వివరించారు. నిందితుణ్ని పట్టుకొనేందుకు కృషి చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందాన్ని కమిషనర్ అభినందించారు.

బస్సు చోరీ కేసులో 9 మంది అరెస్టు

కుషాయిగూడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు చోరీకి గురైన కేసులోనూ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించారని సీపీ అంజనీకుమార్ వెల్లడించారు. దొంగతనానికి గురైన 10 గంటల్లోనే నిందితులు బస్సు అన్ని భాగాలు వేరు చేసేశారని వివరించారు. బస్సు చోరీకి పాల్పడ్డ ఇద్దరు నిందితులు అన్నదమ్ములని తెలిపారు. అఫ్జల్‌గంజ్‌లో ఆటో నడుపుకొనే వీరు జల్సాలకు అలవాటుపడి దొంగతనాలు చేయడం ప్రారంభించారని అన్నారు.

## శ్రీలంకలో ముష్కరులపై భద్రతాబలగాల దాడి

తమను తాము పేల్చివేసుకున్నారు. ఈ ఘటనలో కనీసం 15 మంది చనిపోయినట్లు అధికారులు శనివారం వెల్లడించారు. వీరిలో ముగ్గురు మహిళలతో పాటు ఆరుగురు చిన్నారులు ఉన్నారు. అనుమానితుల కోసం అక్కడి పోలీసు బలగాలు గాలింపు చర్యలు చేపడుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా సమ్మంతురై అనే ప్రాంతంలో ముష్కరులు భారీ ఆయుధాలతో దాగి ఉన్నారని సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు భారీ స్థాయిలో అక్కడికి చేరుకున్నాయి. పోలీసుల రాకను పసిగట్టిన దుండగులు కాల్పులు ప్రారంభించారు. దీంతో ఇరు వర్గాల మధ్య కాసేపు ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో ముగ్గురు ఆత్మాహుతి బాంబర్లు తమని తాము పేల్చుకున్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో మొత్తం 15 మంది మృతి చెందారు. ఈ స్థావరం నుంచి పోలీసులు భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు.

మృతిచెందిన వారు ఉగ్రముతా నేషనల్ తౌహీద్ జమాత్‌కు చెందిన ముష్కరులుగా పోలీసులు అనుమానిస్తున్నారు. దేశంలో దాదాపు 140 మంది ఐసిస్ అనుమానితులు ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. ఇప్పటివరకు 76మంది అనుమానితుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో సిరియా, ఈజిప్టునకు చెందినవారు కూడా ఉండడం గమనార్హం. మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## వాహనం ఢీకొని కూలిన రైతుబజారుగోడ



పెదవాల్తేరు : జివిఎంసి స్థానిక పెదవాల్తేరులో ఏర్పాటు చేయబడిన రైతు బజారు వలన స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది.

వేసవికాలం ఎండలు మండిపోతుండడంతో రైతులు పండించిన కూరగాయలు తెవడానికి నానా అగచాట్లు పడాల్సి వస్తోంది. పంటలకు సరియైన నీరు లేదని వారు వాపోతున్నారు. రైతు బజారులో స్థానికులకు రెండు, మూడు కిలోలకు మించి అమ్మరాదని నిబంధనలు ఉన్నప్పటికీ కొంతమంది మధ్యదళారులు స్థానిక హొటళ్లకు, హొల్‌సేల్ వ్యాపారాలకని చెప్పి రైతుబజారుకు వచ్చి పెద్దమొత్తంలో కూరగాయలు కొనుక్కుని వెళ్లిపోతున్న వైనం స్థానికుల కంటపడిన సంఘటనలూ లేకపోలేదు. ఈ విషయాన్ని రైతు బజార్ ఎస్టేట్ అధికారి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఫలితం లేకపోతోందని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఎస్టేట్ అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. అష్టకష్టాలు పడి ఎలాగోలాగ రైతుబజారుకు కూరగాయలు తెచ్చి అమ్ముకుందామనుకుంటే అప్పుడప్పుడు పాములు, తదితర విషకీటకముల బారిన పడి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకున్న సంగతి తెలిసిందే.

శుక్రవారం రాత్రి సమయంలో ఓ లారీ అతి వేగంగా ప్రయాణించి వస్తూ రైతు బజార్ గోడను బలంగా ఢీకొట్టింది.

దీంతో గోడ కూలిపోయింది. అది రాత్రి సమయం కావున సరిపోయింది.

అదే పగలయి ఉంటే అక్కడే చిల్లర వ్యాపారాలు చేసుకునే వారు అనేక మందికి ప్రాణ నష్టం జరిగి ఉండేది. అసలే అక్కడ ట్రాఫిక్ కష్టాలు ఎక్కువ. ప్రమాదం జరిగిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరిత గతిన గోడను పునర్నిర్మించాలని స్థానికురు అధికారులను కోరుతున్నారు.

# ఘనంగా శిరిడి సాయి నాథుని ఆలయ 21వ వార్షికోత్సవాలు



డాబాగార్డెన్స్: బైరాగి మఠం, వుడ్ యార్డ్ స్ట్రీట్‌లో శ్రీ సాత్ షిరిడి సాయిబాబా మందిర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శిరిడి సాయి నాథుని 21వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కోశాధికారి సిహెచ్. కృష్ణమూర్తి మాట్లాడుతూ బాబా వారికి క్షీరా భిషేకం, ద్వారకామాయి భజన బృందం చే ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి అనే సంకీర్తనలు, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం సుందరాకాండ హనుమాన్ చాలీసా, అన్నసమారాధన, సాయి భజన, సోమవారం బాబా వారి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం, మహిళా కోలాటం, బాబా పల్లకి ఊరేగింపు తదితర కార్యక్రమాలను భక్తుల అందరి సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కావున భక్తులందరూ పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేసి బాబా ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు జీ. నూకేశ్వరరావు, కార్యదర్శి ఎం. ధనలక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఫౌండేషన్ విశాఖ జిల్లా చైర్మన్‌గా భేతిరెడ్డి విజయ్‌కుమార్



నర్సీపట్నంః రోటరీ ఫౌండేషన్ విశాఖజిల్లా రీజనల్ చైర్మన్‌గా భేతిరెడ్డి విజయ్‌కుమార్ ఎంపికయ్యారు. 3020 రోటరీ ఫౌండేషన్ రీజనల్ చైర్మన్‌గా 2019-2020 సంవత్సరాలకు గాను విజయ్‌కుమార్‌ను ఎంపిక చేసినట్లు ఇన్‌కమింగ్ గవర్నర్ బాబి తెలిపారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ రోటరీ మైన్ కమిటీ రోటరీ ఫౌండేషన్‌లో విశాఖ జిల్లా చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు గాను కృతజ్ఞతల తెలుపుతున్నానన్నారు. రోటరీ ఫౌండేషన్ సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. కాగా రోటరీ ఫౌండేషన్‌లో విజయ్‌కుమార్ చురుగ్గా వ్యవహరిస్తున్నారు. రోటరీ క్లబ్ తరపున ఏ కార్యక్రమం నిర్వహించినా ముందుండి నడిపిస్తున్నారు. చైర్మన్‌గా ఎన్నికైన విజయ్‌కుమార్‌ను పలువురు అభినందించారు.

### గురుకుల కళాశాలలో ప్రవేశానికి 28న ఎంట్రన్స్ పరీక్ష

గొలుగొండః సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రవేశానికి ఈ నెల 28న ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జిఎస్.బలరాం తెలిపారు. గొలుగొండలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఈ నెల 28న తేదీన సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు అందించిన విద్యార్థులు 250 మంది పరీక్ష రాయనున్నారని తెలిపారు. వీరికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

# వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## యలమంచిలి సిఐ కెకెవి.విజయ్‌నాథ్

యలమంచిలి రూరల్ః వేసవిలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యలమంచిలి సిఐ కెకెవి.విజయ్‌నాథ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులో మాట్లాడారు. రాత్రి సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు డబ్బు ఆస్తులు పోకుండా భారీగా రక్షణ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఆభరణాలకు మెరుగుపడతామన్న నెపంతో కొందరు గ్రామాల్లో తిరుగుతారని, వీరి చేతిలో మోసపోవద్దని కోరారు. ఇలాంటి వారు ఎవరైనా వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. రాత్రి వేళల్లో గాలి కోసం ఇంటి డాబాపై పడుకొని ఇంటికి తాళాలు వేయడం చాలా మంది మరచిపోతున్నారన్నారు. ఇంటిలో ఎవరో ఒకరు ఉండటం మంచిదన్నారు. తలుపు తెరచి పడుకోవడం మంచిది కాదని సూచించారు. ఆలయాల కమిటీలు సమావేశమై రాత్రుళ్లు కాపలాదారును పెట్టుకోవాలన్నారు. బంగారం, ఇతర దుకాణాల వారు విధిగా సిసి కెమెరాలు పెట్టుకోవాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఏటిఎం వద్ద కాపు కాచి మోసాలకు పాల్పడుతుంటారన్నారు. ఏజిఎం పిన్ నెంబర్లు ఎవరికి ఇవ్వకూడదన్నారు. ద్విచక్ర వాహనాలను తగు రీతిలో భద్రపరుచుకోవాలన్నారు. ఆరుబయట ఇంటి ముందు తాళాలు వేయకుండా విడిచిపెట్టకూడదని చెప్పారు. అపరిచితులు నేరాలకు పాల్పడితే చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోకుండా వారిని పోలీసులకు అప్పగించాలని కోరారు.

## ప్రమాదకరంగా ప్రశాంతినగర్ ముఖద్వారం

నర్సీపట్నంః నర్సిపట్నం మున్సిపాలిటీ పరిధిలో గల 15వ వార్డు ప్రశాంతి నగర్, బ్యాంక్ కాలనీ, అనకాపల్లి రోడ్డు దగ్గరలో గల నలంద అమరావతి పాఠశాల ఎదురుగా ఉన్న ప్రశాంతినగర్ ముఖ ద్వారా మార్గం చాలా ప్రమాదంగా మారిందని ప్రశాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అది చాలా లోతట్టు ప్రాంతంలో ఉందని, కొత్తగా తారు రోడ్డులు వేసినప్పుడు రోడ్డు ఎత్తు చేయడం వల్ల వాహనాలు దిగడం, ఎక్కడం చాలా కష్టతరమైందన్నారు. దాంతో పాటు రాత్రి పూట ప్రశాంతినగర్ ముఖద్వారంలో ఎటువంటి వీధిదీపాలు కూడా లేవని, వాహన చోదకులు, ప్రశాంతినగర్ వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అమరావతి పాఠశాల యొక్క బస్సులు ప్రశాంతి నగర్ ముఖద్వారం దగ్గరలో పార్కింగ్ చేయడం వల్ల వాహనచోదకులు ప్రమాదానికి గురవుతామని భయభ్రాంతులతో వాహనాలు నడపటం జరుగుతుందన్నారు. కావున అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ప్రశాంతినగర్ ముఖద్వారంలో వీధి దీపాలు, మార్గమధ్యంలో ఎటువంటి వాహనాలు నిలపకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటారని కోరారు.

## ఉపాధ్యాయులకు తప్పని తిప్పలు

రోలుగుంటః మధ్యాహ్న భోజనం అమలు పరచడానికి నానా తంటాలు పడుతున్నారు. భోజనానికి విద్యార్థులు రాకున్నా ఉపాధ్యాయులు మాత్రం జాబ్‌చార్జ్ ప్రకారం హాజరవాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు.

ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అమలు కొనసాగిస్తున్న నేపథ్యంలో మండలంలో గల అన్ని పాఠశాలల్లోను సుమారుగా 3,583 మంది విద్యార్థులు వినియోగించుకోవాలి. సెలవుల కారణంగా కనీసం సగం మంది కూడా భోజనానికి హాజరు కావడం లేదు. తొలి రోజు ఈ నెల 1,283 మంది కాగా రెండో రోజు 1,035కి తగ్గిపోయింది. మరుచటి రోజు కూడా అదే పరిస్థితి. రోలుగుంట ఎంపిపి మెయిన్ పాఠశాలలో పాఠశాల సంఖ్య ప్రకారం రోజుకు 95 మంది వినియోగించుకోవాల్సి ఉండగా ఆరోజు కేవలం 30 మంది మాత్రమే భోజనం చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు భానుప్రసాద్ తెలిపారు. పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటిస్తున్న సందర్భంగా పిల్లలంతా ఎవరి ఊళ్లకు వాళ్లు వెళ్లిపోతున్నా, ఎవరు హాజరు కాకపోయినా తాము మాత్రం హాజరు కాక తప్పడం లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు.

# సిమ్స్ బాధితులకు సత్వర న్యాయం చేయాలి



డాబాగార్డెన్స్: సిమ్స్ బాధితుల సమస్య పరిష్కారమే లక్ష్యంగా 6 ఏళ్లకు పైగా రాజీలేని పోరాటం సాగిస్తున్నామని, 26,000 మంది బాధితులకు కంపెనీకి కట్టిన సొమ్ము రప్పించేందుకు హైకోర్టులో న్యాయ పోరాటం చేస్తున్నామని సిమ్స్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డి దేవుడు బాబు తెలియజేశారు. శనివారం ఉదయం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిమ్స్ యాజమాన్యంతో తమ సంఘం కుమ్మక్కు కాలేదని, తమ సంఘం పై వస్తున్న ఆరోపణలు నిజం కాదని తెలియజేశారు. సిమ్స్ సంస్థ బాధితులకు చెల్లించవలసిన సొమ్ములు 126 కోట్ల రూపాయలు ఉందని ప్రభుత్వ ఆదేశాల మేరకు సిఐడి శాఖ రాష్ట్రవ్యాప్తంగా వివిధ చోట్ల కంపెనీకి సంబంధించిన 246 ఎకరాలు స్వాధీనం చేసుకుందని తెలియజేశారు. సిమ్స్ ఆస్తులను స్కీము ఆఫ్ అరేంజ్మెంట్ కింద బాధితులకు భూమిని ఇచ్చే విధంగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ కోర్టులో కేసు వేసి అతి పెద్ద విజయం సాధించామని తెలిపారు. హైకోర్టు ద్వారా సిమ్స్ ఆస్తులను వేలం వేయించి తద్వారా వచ్చిన సొమ్మును బాధితులకు అందజేసే విధంగా కోర్టులో న్యాయ పోరాటం చేస్తున్నామని తెలిపారు. ప్రజలను మోసగించిన సిమ్స్ సంస్థ యజమాని సురేంద్ర గుప్తాను ప్రభుత్వం తిరిగి అరెస్ట్ చేసి అతను కొత్తగా చేస్తున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు ఐ రమాదేవి, సహాయ కార్యదర్శి రవి, కార్యదర్శి జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల ఆసుత్రుల్లో సిబ్బంది కొరత

కొయ్యూరుః మండలంలో పశువుల ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత కారణంగా సకాలంలో పశువులకు వైద్య సేవలందడం లేదు. దీంతో పశువుల యాజమానులు ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలో నాలుగు పశువుల ఆసుపత్రిల్లో వెటర్నరీ అసిస్టెంట్, అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాజేంద్రపాలెంలో ఉన్న ప్రధాన పశువుల ఆసుపత్రిలో వెటర్నరీ అసిస్టెంట్‌తో పాటు అటెండర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. గతంలో ఇక్కడ పని చేసిన వారిని మైదాన ప్రాంతానికి బదిలీ చేశారు. ఆ తర్వాత ఆ పోస్టులు భర్తీ చేయలేదు. సిబ్బంది లేక శరభన్నపాలెం రూరల్ లైవ్ స్టాన్ యూనిట్(ఆర్ఎల్‌యూ) ఏకంగా మూతపడింది. కంఠారం ఆసుపత్రి వైద్యులను ఆరు నెలల క్రితం నాతవరం మండలం గునుపూడికి డిప్యూటేషన్ వేశారు. దీంతో అక్కడ పశువులకు వైద్య సేవలందలేదు. ఇటీవల డిప్యూటేషన్ రద్దు చేశారు. డౌనూరులోను అదే పరిస్థితి. అక్కడ కూడా సిబ్బంది కొరత ఉంది. సిబ్బంది కొరత కారణంగా పశువులకు సకాలంలో వైద్య సేవలందడం లేదని పశువుల యాజమానులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని వారు కోరారు.

## గ్రామానికి అడ్డంగా వేసిన గేటును తొలగించాలని ధర్నా



రోలుగుంటః ఎంకె.పట్నం పంచాయతీ పరిధిలో కొరుప్రోలు గిరిజన గ్రామానికి అడ్డంగా వేసిన గేటును తొలగించాలని కోరుతూ శనివారం సిపిఎం ఆధ్వర్యంలో రోలుగుంట తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు, మండల కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ ఈ గేటును తొలగించాలని కోరుతూ గత ఆరు నెలల క్రితం కోరుతున్నామన్నారు. రియల్ ఎస్టేట్ రాజుకి స్థానిక దళితులు, గిరిజనులు ఘర్షణకు దిగారన్నారు. దీనికి తహాశీల్దార్ ఇరువర్గాల వద్ద చర్చ నిర్వహించారన్నారు.

గతంలో రెండు వాయిదాలు ఇరువర్గాలను పిలిపించారని, తర్వాత ఎన్నికల అయిన వెంటనే కొరుప్రోలు రోడ్డు సమస్య పరిష్కారం చేస్తామని చెప్పి రియల్ ఎస్టేట్ రాజుకు అనుకూలంగా ఉండి కుమ్మక్క గేటు ముందు ఉన్న గొయ్యిను తొలగించి రాజు మామిడి తోటకు దారి ఇచ్చారన్నారు. కానీరాజు భూమి వెనుక ఉన్న దళితులకు, గిరిజనులకుఅడ్డగా ఉన్న గేటును తొలగించలేదన్నారు. ప్రజలు పనులు చేయాలంటే ఎన్నికల నిబంధనలు ఉన్నాయని చెప్పారని, కానీ రాజు పనికి మాత్రం ఎన్నికల నిబంధనలు వర్తించవా అని ప్రశ్నించారు.

వెంటనే గేటును తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు, దళితులు పాల్గొన్నారు.

# గీతం ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

## మే 9 నుంచి 11 వరకు మూడు రాష్ట్రాలలో అడ్మిషన్ కౌన్సిలింగ్



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ (బి.టెక్, ఎమ్.టెక్), ఫార్మశీ (బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ), ఆర్కిటెక్చర్ (బి.ఆర్క్, ఎమ్.ఆర్క్ ) కోర్సులలో ప్రవేశానికి గాను ఈ ఏడాది దేశ వ్యాప్తంగా 50 పట్టణాలలో నిర్వహించిన అఖిల భారత స్థాయి గీతం ప్రవేశ పరీక్ష (గ్యాట్-2019 ) ఫలితాలను శనివారం ఇన్ ఛార్జి వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ విడుదల చేశారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్ , బెంగళూరు క్యాంపస్‌లలో నిర్వహిస్తున్న బి.టెక్, ఎమ్.టెక్ కోర్సులకు, బి.ఫార్మశి, ఎమ్.ఫార్మశి కోర్సులకు, బి.ఆర్క్, ఎమ్.ఆర్క్ కోర్సులకు నిర్వహించిన గ్యాట్-2019 ప్రవేశ పరీక్షకు అన్ని రాష్ట్రాల నుంచి దాదాపు 50వేల మంది ధరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు.

గీతం ప్రవేశపరీక్షలో విద్యార్థులకు లభించిన ర్యాంక్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాల్లో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ లోనూ, కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ఆన్‌లైన్ విధానంలో 2019 మే 9నుంచి 11తేదీ వరకు మొదటి విడత అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఏఐసిటిఇ (ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్), ఫార్మశీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా , కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సంస్థల అనుమతితో విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్ కోర్సులకు అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తోందని తెలిపారు.

***టాప్ 10 ర్యాంకర్ల వివరాలు:***

గ్యాట్ -2019 లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివరాలను ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రకటించారు.

మొదటి ర్యాంకు తూర్పుగోదావరి జిల్లా లోని తిరుమల జూనియర్ కళాశాల విద్యార్థి బి.దుర్గప్రసన్నసాయి కైవశం చేసుకోగా రెండవ ర్యాంకు విశాఖ ఫిట్జీ జూనియర్ కళాశాల విద్యార్థిని నౌశీన్‌కు లభించింది. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన శశి జూనియర్ కళాశాల విద్యార్థులు షేక్‌లక్‌మన్‌లాల్, కె.ఎస్.వి.వి.శివరామకృష్ణ, సి.ఆర్యన్‌రెడ్డి వరసగా 3,4,5 ర్యాంకలను సాధించారు. ఆరవ ర్యాంకు తూర్పుగోదావరిజిల్లా లోని తిరుమల జూనియర్ కళాశాల విద్యార్థి ఎస్.వంశీకృష్ణ, 7వ ర్యాంకు విశాఖ శ్రీ చైతన్య ఐఐటి అకాడమీ విద్యార్థి జి.వెంకటసాయి, 8వ ర్యాంకు విశాఖ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి ఐ.సత్యయశ్వంత్ కేశవ్, 9వ ర్యాంకు తూర్పుగోదావరి జిల్లా తిరుమల జూనియర్ కళాశాల విద్యార్థి ఎన్.వెంకటసాయి కృష్ణ కళ్యాణ్,10వ ర్యాంకు విశాఖ ఫిట్జీ జూనియర్ కళాశాల విద్యార్థిని ఆర్.శిరీష సాధించారని ఇన్‌ఛార్జి వైస్ చాన్సలర్ వెల్లడించారు.

***ప్రతిభ గల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు:***

ఈ ఏడాది నుంచి ప్రతిభగల విద్యార్థులను పెద్దఎత్తున ప్రోత్సహించడానికి రూ.30 కోట్ల మేర స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రాయితీలను విశ్వవిద్యాలయం అందించనున్నదని ఇన్ ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రకటించారు.

గీతం ప్రవేశ పరీక్షలో మొదటి 10 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 11 నుంచి 100 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 75 శాతం రాయితీ ఉంటుందని,101 నుంచి 500 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని, 501 నుంచి 3000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 25 శాతం రాయితీ ఉంటుందని ఇన్ ఛార్జి వైస్-ఛాన్సలర్ వెల్లడించారు.

జేఈఈ మెయిన్ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో మొదటి 250 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 251 నుంచి 2500 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 75 శాతం రాయితీ ఉంటుందని,2501 నుంచి 6000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని,6001 నుంచి 50,000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 25 శాతం రాయితీ ఉంటుందని ఆయన వెల్లడించారు.

ఎపి ఎంసెట్, తెలంగాణ ఎంసెట్ ప్రవేశ పరీక్షలలో మొదటి 50 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 51 నుంచి 500 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 75 శాతం రాయితీ ఉంటుందని,501 నుంచి 2000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని,2001 నుంచి 25,000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 25 శాతం రాయితీ ఉంటుందని ఆయన వెల్లడించారు.

***కోర్ ఇంజనీరింగ్ కోర్సులలో ఫీజు రాయితీ***

బి.టెక్ లోని కోర్ ఇంజనీరింగ్ కోర్సులలో విద్యార్థుల చేరికను ప్రోత్సహించడానికి సివిల్, మెకానికల్, ఇఇఇ కోర్సులతో పాటు బయోటెక్నాలజీ కోర్సులో ప్రవేశం పొందే విద్యార్థులకు ప్రత్యేకంగా ఏడాదికి రూ. 50వేల రుపాయల స్కాలర్‌షిప్‌ను ఫీజులో రాయితీగా అందించనున్నట్లు ఇన్ ఛార్జి వైస్ ఛాన్సలర్ వెల్లడించారు.

ఎమ్‌టెక్ లో ప్రవేశం పొందేవారికి ఏడాదికి రూ.80 వేల రుపాయలు, ఎమ్‌ఆర్క్ ప్రవేశం పొందేవారికి ఏడాదికి రూ.60 వేల రుపాయలు, బి.ఫార్మశీలో ప్రవేశం పొందేవారికి ఏడాదికి రూ.80 వేల రుపాయలు, ఎమ్.ఫార్మశీ ప్రవేశం పొందేవారికి ఏడాదికి రూ.2.లక్షల 50 వేల రుపాయలు స్కాలర్‌షిప్‌లను అందజేస్తామన్నారు. అలాగే ప్రతిభ ఆధారంగా ఎమ్.టెక్, ఎమ్.ఫార్మశీ చదువుతున్న వారికి ఏడాదికి రూ. 50 వేల రూపాయలు టీచింగ్ అసిస్టెంట్‌షిప్ అందజేస్తున్నట్లుని ఇన్ ఛార్జి వైస్-ఛాన్సలర్ తెలిపారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, గీతం హైదరాబాద్ ప్రాంగణం ప్రో-వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.శివప్రసాద్, అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర పాల్గొన్నారు

# తెలుగు విభాగానికి దత్తాత్రేయ శాస్త్రి ఖ్యాతి తెచ్చారు

- పదవీ విరమణ సత్కార సభలో వక్తలు
- వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రా యూనివర్శిటీః తెలుగు విభాగానికి దత్తాత్రేయ శాస్త్రి ఖ్యాతిని తెచ్చారని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శనివారం ఉదయం తెలుగు విభాగంలో ఏర్పాటు చేసిన ఆచార్య మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి పదవీ విరమణ సత్కార సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార సాహిత్య ప్రావీణ్యం కలిగిన దత్తాత్రేయ శాస్త్రి వంటి వ్యక్తులు పదవీ విరమణ చేయడం వర్సిటీకి తీరని లోటన్నారు. కేవలం విద్యార్థులకు కాకుండా, తెలుగు శాఖ ఆచార్యులకు సైతం తీరని లోటన్నారు. ఇటువంటి వ్యక్తులను వర్సిటీలో గౌరవ ఆచార్యులుగా నియమించి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. విభాగం నుంచి దీనికి సంబంధించిన లేఖ తనకు అధికారికంగా అందించాలని సూచించారు. ఆచార్య దత్తాత్రేయ శాస్త్రి గౌరవ ఆచార్యునిగా వర్సిటీకి మరిన్ని సేవలు అందించి, తన జ్ఞానాన్ని నేటి తరానికి పంచాలని కోరారు.

విభాగ ఆచార్యులు జి.యోహాన్ బాబు మాట్లాడుతూ తామంతా ఒకే పర్యాయం అధ్యాపక వృత్తికి వచ్చామన్నారు. తమకు సైతం తెలియని అనేక విషయాలను దత్తాత్రేయ శాస్త్రి తమకు తెలిపేవారన్నారు. ఇటువంటి ఆచార్యులు పదవీ విరమణ విభాగానికి, ఆచార్యులకు, విద్యార్థులకు ఎంతో బాధను కలిగిస్తోందన్నారు. వర్సిటీలోని ఇతర విభాగాల ఆచార్యులు అసూయపడే విధంగా ఆచార్య దత్తాత్రేయ శాస్త్రి జ్ఞానం నిలచేదన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తదితరులు ప్రసంగించారు. అనంతరం దత్తాత్రేయ శాస్త్రి దంపతులను ఘనంగా సత్కరించారు.

# 35 మంది బడి బయట పిల్లల గుర్తింపు

- సీఆర్పీలు, కస్తూర్బా విద్యాలయాల్లో పని చేసే సిబ్బంది
- ఈ నెల 30వ తేదీ వరకు గుర్తింపు

రావికమతంః మండల వ్యాప్తంగా బడి ఈడు పిల్లల గుర్తింపు కార్యక్రమం చురుగ్గా జరుగుతుంది. విద్యాశాఖ ఆదేశాల మేరకు మండల పరిధిలోని సీఆర్పీలు, కస్తూర్బా విద్యాలయాల్లో పని చేసే సిబ్బంది గ్రామాల్లో తిరిగి బడి ఈడు పిల్లల ఎంత మంది ఉన్నారో సర్వే చేస్తున్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 22 నుంచి 30 వరకు జరుగుతుంది. మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో 163 మంది బడి ఈడు పిల్లలున్నట్లు గుర్తించారు. వారంతా బడిబయట ఉన్నారా? లేదా ఇప్పటికే పాఠశాల్లో చేరారా? చేరితే ఏ పాఠశాలలో, ఏ తరగతిలో ఉన్నారు? వలస వెళ్లారా? తదితర వివరాలను గ్రామాల వారీగా సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 35 మంది బడి ఈడు పిల్లలు బడి బయట ఉన్నట్లు గుర్తించారు.

# విజయభాను సంపాదకీయం

## పోలింగ్.. ఉత్కంఠ

దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలలో పోలింగ్ ముగియడంతో బీజేపీ, కాంగ్రెస్ ముఖాముఖి తలపడే రాష్ట్రాలపై ఉత్కంఠ నెలకొన్నది. 29న నాలుగవ దశ పోలింగ్‌తో పాటు మరో మూడు దశలు మిగిలి ఉన్నప్పటికీ ఇప్పటికే జరిగిన ఓటింగ్ సరళిపై అంచనాలు మొదలై, మిగతా స్థానాలపై ఒత్తిడి పెరుగుతున్నది. ఏడు దశలు గల ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో గడిచిన మూడు దశల్లో బీజేపీకి ప్రతిపక్ష కూటమి నుంచి గట్టి పోటీ ఉందని తెలుస్తున్నది. దక్షిణాదిన బీజేపీకి గల ఒకేఒక్క ఆశ కర్ణాట క. ఇక్కడ కాంగ్రెస్-జేడీఎస్ కలిసి పోటీచేశాయి. అయినా ఏ పక్షమూ కచ్చితంగా గెలుస్తామని చెప్పుకోలేని పరిస్థితి ఉన్నది. మహారాష్ట్రలో 29న చివరి దశ పోలింగ్ ఉన్నది. మొదటి మూడు దశల్లో కాంగ్రెస్-ఎన్సీపీ కూటమికి బీజేపీ- శివసేనతో హోరాహోరీ పోరు సాగింది. జార్ఖండ్‌లో కూడా కాంగ్రెస్ కూటమి బీజేపీకి బలమైన సవాల్ విసురుతున్నది. పోలింగ్ ముగిసిన గుజరాత్ లో బీజేపీ స్థానాలు గతంలో కన్నా తగ్గుతాయనే అభిప్రాయం నెలకొన్నది. బీజేపీ 2014లో గెలుచుకున్న 282 స్థానాల లక్ష్యాన్ని చేరుకోవాలన్నా, ఎన్డీయే కూటమి మెజార్టీ సాధించాలన్నా 80 స్థానాలున్న ఉత్తరప్రదేశ్, 48 స్థానాలున్న మహారాష్ట్ర, 40 స్థానాలున్న బీహార్ కీలకం. బీహార్‌లో మిగితా నాలుగు దశల్లో 26 స్థానాలకు పోలింగ్ జరుగనుంది. ఇందులో 18 గతంలో బీజేపీ గెలుచుకున్నవే. వీటి పరిస్థితి అనిశ్చితంగానే ఉన్నది. ఈ మూడు రాష్ట్రాలలో ఫలితాలు అనుమానంగా మారినప్పుడు, బీజేపీ ప్రాబల్యం గల మిగతా రాష్ట్రాల సీట్లు మరింత ప్రాధాన్యం పొందుతాయి. పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ చిన్న రాష్ట్రాలు కూడా రెండు జాతీయ పార్టీలకు కీలకమైనవి. నాలుగవ దశ నుంచి మధ్యప్రదేశ్, రాజస్థాన్ లో పోలింగ్ ప్రారంభం కాబోతున్నది. మొత్తం 54 స్థానాలున్న మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల లో కాంగ్రెస్, బీజేపీ మధ్య రసవత్తర పోరు సాగనుంది. మధ్యప్రదేశ్‌లోని 29 లోక్‌సభ స్థానాల లో 2014 ఎన్నికల్లో బీజేపీ 27 గెలుచుకున్నది. మిగితా రెండు స్థానాల్లో కాంగ్రెస్ దిగ్గజాలు కమల్‌నాథ్, జ్యోతిరాదిత్య సింథియా నెగ్గారు. కానీ గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేజిక్కించుకున్నది. మొత్తం 230 సీట్లలో కాం గ్రెస్, 114, బీజేపీ 109, బీఎస్పీ రెండు, ఎస్పీ ఒకటి గెలుచుకున్నాయి. ఇండిపెండెంట్లు నాలు గు స్థానాల్లో నెగ్గారు. కాంగ్రెస్ ఓట్ల శాతం 40.9 కాగా, బీజేపీ 41 శాతం ఓట్లు తెచ్చుకున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ సరళి ప్రకారం లోక్‌సభ సీట్లు పరిగణిస్తే- బీజేపీకి 18, కాంగ్రెస్‌కు 11 వస్తాయి. దీన్నిబట్టి పోటీ ఎంత గట్టిగా ఉం దో ఊహించుకోవచ్చు. బీఎస్పీ, ఎస్పీతో పొత్తు పెట్టుకోకుండా కాంగ్రెస్ మొండిగా జూదానికి దిగింది. రాజస్థాన్‌లోని మొత్తం 25 స్థానాలకు వచ్చే రెండు దశల్లో పోలింగ్ జరుగవలసి ఉన్న ది. ఇక్కడా కాంగ్రెస్, బీజేపీలకు హోరాహోరీ పోరాటమే. 2014 లోక్‌సభ ఎన్నికల్లో అన్ని స్థానాలనూ బీజేపీ గెలుచుకున్నది. కానీ గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో - మొత్తం 200 స్థానాల్లో- కాంగ్రెస్ 101 గెలుచుకొని అధికారం చేపట్టింది. బీజేపీ 73 గెలుచుకొన్నది. కానీ రెండు పార్టీల మధ్య మొత్తం ఓట్ల తేడా 0.5 శాతమే. అసెంబ్లీ ఎన్నికల సరళి ప్రకారం చూస్తే- కాంగ్రెస్‌కు 14 లోక్స భ స్థానాలు లభించాలె. ఈ రెండు రాష్ట్రాలలోనూ బీజేపీ, కాంగ్రెస్ వీలైనన్ని ఎక్కువ సీట్ల కోసం తలపడుతున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఎంత మేర స్థిరపడ్డాయి, మోదీ వ్యతిరేకత ను కాంగ్రెస్ ఎంత మేర సొమ్ము చేసుకోగలుగుతుందనేది ఆసక్తిదాయకం. ఈ నెల 29న జరిగే నాలుగవ దశ పోలింగ్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటే- తొమ్మిది రాష్ట్రాలలోని 71 సీట్లలో ప్రజలు తీర్పునివ్వనున్నారు. మహారాష్ట్రలో 17, రాజస్థాన్‌లో 13, యూపీలో 13, పశ్చిమబెంగాల్‌లో ఎనిమిది, మధ్యప్రదేశ్‌లో ఆరు, ఒడిశాలో ఆరు, బీహార్‌లో ఐదు, జార్ఖండ్‌లో మూడు స్థానాలకు పోలింగ్ జరుగనుంది. 71 సీట్లలో 45 గతంలో బీజేపీ గెలుచుకున్నవే. నాలుగవ దశ పోలింగ్ సరళితో వివిధ రాజకీయపక్షాల నాయకులకు ఎన్నికల అనంతర బలాబలాలపై కొంత స్పష్టత ఏర్పడుతుంది. సోమవారంతో నాలుగు దశల్లో మొత్తంగా 374 స్థానాల పోలింగ్ ముగిసి ఉంటుంది కనుక తెరవెనుక మంతనాలు జోరందుకుంటాయి. ప్రాం తీయ పార్టీలు బలంగా ఉన్నచోట బీజేపీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నది. కానీ కాంగ్రెస్, బీజేపీ ఎంతమేర పరస్పరం బలహీనపరచుకొని లబ్ధి పొందుతాయనేది ఉత్కంఠదాయకంగా ఉన్నది. మే 23న ఫలితాలు వెలువడే వరకు వేచి చూడకుండా వివిధ పార్టీలు ముందుగానే పావులు కదుపుతుంటాయి. రెండు పెద్ద జాతీయపార్టీలు చెరి ఎన్నేసి సీట్లు తెచ్చుకుంటే ఏ పరిస్థితి ఉంటుందనే ఊహాగానాలు ఇప్పుడే మొదలయ్యాయి. మమతాబెనర్జీ ఈ మధ్య ఫెడరల్ ఫ్రంట్ గురించి మాట్లాడారు. ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యాన్ని ఎవరూ ఉపేక్షించలేరు.

## భానుడి భగ భగలు... ప్రజలకు సెగ సెగలు

ములగాడ: రోజురోజుకు భానుడి ప్రతాపానికి ప్రజలు విలవిలలాడుతున్నారు ఉదయం 10 గంటల తర్వాత బయటికి వచ్చేందుకు భయపడుతున్నారు దీంతో ప్రధాన రహదారులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి రోజురోజుకీ పెరిగిపోతున్న ఉష్ణోగ్రత పాటు ఉక్క పోత భరించలేక ఉక్కిరిబిక్కిరవుతున్నారు వీరిలో చిన్నపిల్లలు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ఎండ తీవ్రతకు చాలా ఇబ్బందులు పడుతున్నారు వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే వచ్చే నెల ఇంకా ఝుతీ ఎంత దారుణంగా ఉంటుందోనని ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు.

మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వీధులు ప్రధాన రహదారులు బోసిపోతున్నాయి వేసవి దాహం తీర్చేందుకు శీతల పానీయాల పై ప్రజలు ప్రజల మొగ్గు చూపుతున్నారు దీంతో వేసవి కాలాన్ని ఆసరాగా తీసుకుని చాలామంది శీతల పానీయాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు ప్రస్తుతం ఉన్న వేసవి కాలానికి అనుగుణంగా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వైద్యులు వివరిస్తు చిన్నపిల్లలు వృద్ధులు వడదెబ్బ తగలకుండా అత్యవసర పరిస్థితుల్లో ఇంటి నుండి బయటికి వెళ్లే సమయంలో రక్షణగా గొడుగులు టోపీలు ఉపయోగించాలని ప్రభుత్వ అన్ని ఆసుపత్రిలో ఓ ఆర్ ఎస్ ప్రజలకు అందే విధంగా ఏర్పాటు చేశామని వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య నిపుణుల సలహాలు పలు సూచనలు అందించారు భానుడు ప్రతాపానికి ప్రజలు సెగ సెగలు అవుతున్నారు




గ్రేటర్ విశాఖ 28వ వార్డులో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉచిత మజ్జిగను పంపిణీ చేస్తున్న 28వ వార్డు అధ్యక్షుడు బంటుపల్లి సూర్యనారాయణ.

## రోడ్డు ప్రమాదంలో హీరోకు గాయాలు:మహిళ మృతి



అమరావతి: మంగళగిరి మండలం చినకాకాని జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా, యువ కథానాయకుడు సుధాకర్ గాయపడ్డాడు. శేఖర్‌కమ్ముల దర్శకత్వంలో వచ్చిన లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ చిత్రంతో వెండితెరకు పరిచయమైన సుధాకర్.. తాజాగా నువ్వు తోపురా చిత్రంలో నటించారు.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా హైదరాబాద్ నుంచి గుంటూరు వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై మొక్కలకు నీళ్లు పెడుతున్న మహిళను సుధాకర్ కారు ఢీకొంది. ఈ ఘటనలో ఆ మహిళ అక్కడికక్కేడే మృతి చెందగా, కారులో ఉన్న నటుడు సుధాకర్ గాయపడ్డారు.

## పాకిస్థాన్‌పై అమెరికా ఆంక్షలు: ఇక నో వీసా!




వాషింగ్టన్: పాకిస్థాన్‌పై అగ్ర రాజ్యం అమెరికా ఆంక్షలు విధించింది. అమెరికా నుంచి బహిష్కరణకు గురైన పాక్ జాతీయులు, వీసా గడువు ముగిసినా ఇంకా అమెరికాలో ఉంటున్న పాకిస్థానీయులను స్వదేశానికి రప్పించేందుకు పాక్ నిరాకరించడంతో అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో పాకిస్థానీయులకు వీసాల మంజూరును అమెరికా నిలిపివేసే అవకాశం ఉందని అధికారవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

పాక్‌తో దౌత్య సంబంధ విషయాల్లో ఎలాంటి మార్పు చేర్పులు ఉండవు. కానీ, ఆంక్షలు విధిస్తున్నట్లు ఫెడరల్ రిజిస్ట్రార్ ఏప్రిల్ 22న నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని వల్ల పాకిస్థానీయులకు వీసాల మంజూరు ప్రక్రియను ప్రస్తుతానికి నిలిపివేయవచ్చు.అని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.అమెరికా ఆంక్షలు విధించిన పది దేశాల జాబితాలోకి పాకిస్థాన్ కూడా చేరింది. అమెరికా న్యాయ నిబంధనల ప్రకారం ఆయా దేశాలు దేశబహిష్కృతులను, వీసా గడువు ముగిసిన వారిని వెనక్కి తీసుకెళ్లడానికి నిరాకరిస్తున్నాయి. ఇప్పటికే గయానా(2001), గాంబియా(2016), కంబోడియా, ఎరిట్రియా, గునియా, సియెర్రా లియోన్(2017), బర్మా, లావోస్(2018) దేశాలపై ట్రంప్ ప్రభుత్వ ఆంక్షలు కొనసాగుతుండగా, ఈ ఏడాది ఘనా, పాకిస్థాన్ వచ్చి చేరాయి.

ఆంక్షలు మినహా మిగిలిన అన్ని దౌత్య సంబంధ విషయాలు యథావిధిగా కొనసాగుతాయి. ఈ ద్వైపాక్షిక అంశాన్ని ఇరుదేశాల ప్రభుత్వాలు కూర్చొని చర్చిస్తాయి. అయితే, ఎప్పుడనే విషయాన్ని మాత్రం చెప్పలేం.అని స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి తెలిపారు. అమెరికా విధించిన తాజా ఆంక్షలపై యూఎస్‌లో పాకిస్థాన్ మాజీ అంబాసిడర్ హుస్సేన్ హక్కానీ స్పందించారు. తాజా చర్యతో అమెరికా వెళ్లాలనుకునే పాకిస్థానీయులకు ఇబ్బందులు తప్పవని అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్ నుంచి అమెరికా వెళ్లాలనుకునే వారికి ఇది శరాఘాతమే. దేశ బహిష్కృతుల విషయంలోఅమెరికా న్యాయ నిబంధలను పాకిస్థాన్ అధికార వర్గాలు గౌరవించక తప్పదు. అని ఆయన అన్నారు. దేశ బహిష్కృతులు, వీసా గడువు ముగిసిన వారిపై కఠిన చర్యలు తప్పవని ట్రంప్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన రోజునే స్పష్టంగా చెప్పింది. ఇందులో భాగంగానే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న దేశాలపై ఆంక్షలు విధిస్తోంది.

## కవి సమయం

### కర్మ ప్రారబ్ధం

ఆరతార మూర్తులకు సైతం
కర్మ ప్రారబ్ధం తప్పదు
సంచిత, పురాకృత కర్మల
ఫలితం తప్పించుకొనుట అసాధ్యం
సుఖదుఃఖముల యందు సమదృష్టి
సర్వజీవ, సర్వమానవ సమానత్వ భావన
శృతి మించిన రాగద్వేషాదులు త్యజించుట
మన జీవన ప్రథమ కర్తవ్యం
సాదభావన, కర్మఫలములు త్యజించుట
తామరాకు పై నీటిబొట్టు జీవనం
ఈశ్వరార్పణ బుద్ధితో కర్మాచరణ
జనుల సేవతో జీవితాన్ని గడపడమే
జనార్థనుని సేవ అన్నది ఆర్యక్తి

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : చైత్ర ; తిథి : నవమి రా.7.17; ధనిష్ట తె.5.03; ఉ.వ.6.54ల 8.41.

ఆదివారం 28 -04 -2019

**మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

**వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయునపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది. సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం.

**మిథునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. విద్యార్థి నులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరి గినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

**సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

**కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

**తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

**వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్య క్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగు తాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

**ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్దుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.

**మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

**కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగు తున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూల మవుతాయి.

**మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభా వం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# అక్షింతల పరమార్ధం తెలుసుకుందాం...

సంకీర్తన



### చంద్రుడికి ప్రీతిపాత్రం

నవగ్రహాల్లో ఒక్కో గ్రహానికి ఒక్కో ధాన్యాన్ని దానవస్తువుగా పేర్కొంటారు. ఆ రకంగా నవగ్రహాలలో చంద్రుడికి ప్రీతి కరమైన దానవస్తువు బియ్యం. జ్యోతిషశాస్త్రం ప్రకారం చంద్రుడు మనస్సుకు అధినాయకుడు. మనిషి మనసు, బుద్ధి, గుణము, తల్లి, వ్యసనము ఇత్యాదులన్నీ చంద్ర కారకాలే అని అన్నారు పెద్దలు. అందుకే మనిషిపై చంద్రుడి ప్రభావం ఎక్కువగా ఉం టుంది. ఆ చంద్రుడికి సంకేతమైన బియ్యం కూడా మనిషి మనస్సుపై ప్రభావం చూపుతుంది. మనోధర్మాన్ని నియంత్రిస్తాయి.

### దీవెన పరమార్థం

శాస్త్రీయంగా చూస్తే, మనిషి దేహం ఓ విద్యుత్ కేంద్రం. విద్యుత్ సరఫరాల్లో హెచ్చుతగ్గులు సాధారణం. ఈ వ్యత్యాసాలు మనిషి మనస్సు మీద, ఆరోగ్యం మీద ప్రభావాన్ని చూపుతాయి. మనుషుల్లో తమో, రజో, సాత్త్వికాలనే త్రిగుణాలకూ కారకము. పెద్దలు వధూవరులపై అక్షతలు చల్లి ఆశీర్వదించే సమయంలో, దేహం లోని విద్యుత్తులో కొంత బాగం ఈ అక్షతలను తాకు తాయి. ఆశీస్సులు ఇచ్చే వాళ్ల నుంచి, పుచ్చుకొనే వాళ్ల కొంత విద్యుత్ బదిలీ అవుతుంది.

ఈ కారణంగా అక్షతల ద్వారా పెద్దలలో ఉండే సాత్విక గుణం పిన్నలకు లభిస్తుందనేది మన నమ్మకం.పెద్దలు, విద్వాంసులు, గురువులు, తల్లి దండ్రులు, అత్తమామలు వివాహ సమయంలో, శుభకార్యాలలో మనకు అక్షతలు వేసి శిరస్సును తాకి ఆశీర్వదించడంలోని ఆంతర్యం, పర మార్థం ఇదే!

### జీవుడికి సంకేతం

మరో సిద్ధాంతం ప్రకారం చూస్తే మనిషి దేహంలో విద్యుత్ కేంద్రాలు ఇరవై నాలుగు ఉంటాయట. వాటిలో ప్రధానమైనది శిరస్సు. ఇది విద్యుదుత్పత్తి కేంద్రమే కాదు. విద్యుత్ ప్రసార కేంద్రం కూడా. తలపై అక్షింతలు వేయడం ద్వారా వాటిలోని విద్యుత్‌ను గ్రహించి దేహానికి ప్రసారం చేస్తుంది శిరస్సు.అది సరే కాని! అక్షతలుగా ఉపయోగించే బియ్యానికి పసుపు కుంకుమలు కలపడం ఎందుకు? ఆయుర్వేదం ప్రకారం, చర్మ సంబంధ రోగాల్ని అడ్డుకునే శక్తి పసుపుకు ఉంది. పసుపు నుంచి తయార య్యే కుంకుమకూ ఈ శక్తి ఉంది. అక్షతలు వేసే వారికి ఎలాంటి రోగ సమస్యలున్నా, పుచ్చు కొనే వాళ్ళకి అవి సోకకుండా ఈ పసుపు కుంకుమలు నివారిస్తాయట. అంతేకాక పసుపు కుంకు మలు శుభానికి సంకేతాలు కూడా. ఆధ్యాత్మికంగా చెప్పాలంటే జీవుడికి సంకేతం బియ్యం.

### భగవద్గీతలో ప్రస్తావన

అన్నాద్భవన్తి భూతాని అని మూడవ అధ్యాయంలో శ్రీకృష్ణ పరమాత్ముడు చెప్పాడు. జీవులు అన్నం చేత పుడతారట. ఈ అన్నం తయారీకి మనం ఉపయోగించే ధాన్యం బియ్యం. భగవం తునిపై అక్షతలు వేసి నమస్కరించడం అంటే, జీవుడు ఈ అన్నంలో పుట్టీ, తిరిగి ఈ జీవుడిని భగవంతుడిలోకి చేర్చడమే. అక్షతలలో ఇంతటి పరమార్థం గోచరిస్తుంది.తెలుగులో ఈ అక్షతలని తలంబ్రాలు లేదా తలబ్రాలు అని కూడా అంటారు. తలను:తల యందు పోయబడే, బ్రాలు:బియ్యం అని అర్థం.

### ధాన్యలక్ష్మికి ఆహ్వానం

పూర్వం వధువు ధాన్యలక్ష్మిగా చెప్పబడింది. ఈ తలంబ్రాల కార్యక్రమంలో బియ్యానికి ఒక ప్రత్యేకత ఉంది. ఓ వధువా! నీవు మా ఇంటికి వచ్చాక, మన ఇంట ధాన్యం ఇలా కుప్పతెప్పలుగా విరివిగా ఉండి, మన జీవనానికి ఆధారభూతమైన ధాన్యంతో మనం నిత్య సంపదల వాళ్ళమై తులతూగుతూ ఉండాలి అనే భావానికి అనుగుణంగా ఈ తలంబ్రాల కార్యక్రమం సాగుతుంది.

### వివాహకర్మ పరమార్థం

వరుడు, వధువు శిరస్సులపై తలంబ్రాలు పోసుకొనే దానికి ముందు, వరుడు ముందుగా వధువు చేతిని దర్భతో తుడిచి, దోసిలిలో రెండు మార్లుగా బియ్యాన్ని వేసి, ఆ మీదట పాలని కొద్దిగా చల్లి తలంబ్రాలకి సిద్ధం చేస్తాడు. తలంబ్రాలు వేసాక వధువు ఇలా చెయ్యాలని ఒక పద్ధతి చెబుతుంది. ఈ కాలంలో పురోహితులే చేయించి పోయిస్తున్నారు.ఈ కన్య వంశాన్ని తరింప జేయుగాక పుణ్యం వృద్ధి చెందుగాక.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర కార్యవర్గసభ్యుడిగా ఎం.వి.రాజశేఖర్ నియమాకం



విశాఖపట్నం : భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖలో సభ్యునిగా చేరి గత 20 సంవత్సరాలకు పైగా భారత వికాస పరిషత్ నగర శాఖకు, రాష్ట్ర శాఖకు విశేషమైన సేవలందిం చినం దుకు గాను విశాఖ నగర ప్రముఖ ఆధ్యాత్మికవేత్త భారత వికాస్ పరిషత్ సభ్యులు ఎం.వి.రాజ శేఖర్‌ను రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా నియ మించారు. వీరు 2019-2020వరకు రాష్ట్ర శాఖ ద్వారా నిర్వహించే సేవా కార్యక్రమాలకు వారి వంతుగా ప్రచారం చేయడమే కాకుండా సంస్థ ఉన్నతికి తోడ్పడుతారని తెలియజేస్తున్నాము. గతంలో భారత వికాస పరిషత్ విశాఖ నగర శాఖకు రెండుసార్లు అధ్యక్షునిగాను, రెండు సార్లు కార్యదర్శిగాను, ఒకసారి రాష్ట్ర శాఖకు పి.ఆర్.ఓగాను మరోసారి రాష్ట్ర కార్య వర్గసభ్యులు గాను నిస్వార్థమైన సేవలందించి భారత్ వికాస్ పరిషత్ ఉన్నతికి తోడ్పడ్డారు. వీరిని రాష్ట్ర శాఖలో కార్యవర్గ సభ్యులుగా నియమిం చినందుకు రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు, నగర శాఖ అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్, దక్షిణ ప్రాంతీయ కార్యదర్శి ఎం.వి.వి.సత్యనారాయణలు అభి నందనలు తెలిపారు.

# నేడు జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలు

భీమునిపట్నం : విజయనగరం రాజా డాక్టర్ పూసపాటి విజయరామగజపతిరాజు 95 వ జయంతి పురస్కరించు కొని విశాఖ జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలు తెలుగు మరియు హిందీ భాషల్లో పివీజి.రాజు జీవిత విశేషాలపై నేడు పండిట్ నెహ్రు నగరపాలిక ఉన్నత పాటశాల లో ఉదయం పదకొండు గంటల నుండి పన్నెండు గంటల వరకూ వ్యాస రచన పోటీ అదర్స్ హిందీ ప్రేమీ మండలి ఆద్వర్యంలో నిర్వహిస్తున్నామని అధ్య క్షులు కె ఎస్ ఆర్ కృష్ణారావు తెలిపారు.


# జగన్ కలిసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం : ఋషి కొండ సాయి ప్రియ రిసార్ట్‌లో శని వారం వివాహ వేడుకకు వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో భీమిలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కలిసి మాట్లాడారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో నేడు ఆదివారం వికాస తరంగిణి- ఆరోగ్య వికాస్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించ బడునని వివేకానంద స్పూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శ్రీనువాసవర్మ విలేకర్లకు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఆదివారం ఉదయం 8 గంటల నుండి నిర్వహించబడునని తెలిపారు. ప్రభుత్వ గైనకాల జిస్టులచే మహిళలకు అన్ని రకాల గర్భాశయ పరీక్షలు మరియు ఇతర పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారు. అవసరమైన వారికి మంచి హాస్పటల్స్‌లోపూర్తి స్థాయిలో ఉచితంగా వైద్యం చేస్తామని తెలిపారు. కావున మహిళలు ఈసదావకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ భూమిలో రాత్రి సమయం లో అక్రమంగా గ్రేవేల్ తరలింపు



భీమునిపట్నం : భీమిలి లో ఉన్న క్రిష్ణాకోలని లో ప్రభుత్వ భూమి సర్వే నెం.87 లో కొండ ను తవ్వి అక్రమంగా రాత్రి సమ యంలో గ్రేవేల్ ను తరలిస్తున్నారు. దీనిపై ఆర్.ఐ. రామకృష్ణ, డి.టి. త్రినాధరావులను వివరణ కోరగా విచారణ చేసి బాధితులపై పోలీసులకు పిర్యాదు చేసి వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# గ్రంథాలయ వేసవి శిక్షణా శిబిరానికి అనూహ్య స్పందన



సింహాచలం : 72 వ వార్డు పరిధి సింహాచలం రాజవీధిలో గల శాఖ గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన వేసవి శిక్షణా శిబిరంలో నాల్గవరోజు శిబిరానికి భారీగా విద్యార్థిని విద్యా ర్థులు భారీగా హాజరయ్యారు. శిక్షణలో భాగంగా రిటైర్డ్ ప్రిన్సిపల్ సత్య న్నారాయణ మాస్టరుగారు విద్యార్థిని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణ ఇవ్వగా డ్రాయింగ్ పోటీలు బి నాగరాజ కంప్యూటర్స్ పిల్లలకు పోటీలు నిర్వహించారు స్థానిక సంస్కృతపాఠశాల మాస్టర్ పి వి రవితేజగారు సంస్కృతం భాష గొప్పదనం గూర్చి సంస్కృతం నేర్చుకోమని వివరించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్ మూర్తిగారు రాజుగారు పాల్గొని విద్యార్థులకు వివిద విషయాలపై అవగాహన కల్పించారు ఈ కార్య క్రమం గ్రంథాలయ అధికారి పివిఎన్.రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.

# ప్రశంసనీయం... 'చెంచులక్ష్మీ నృసింహ కల్యాణం'

**- ఘనంగా నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ 19వ వార్షికోత్సవం**



విశాఖపట్నం :సంప్రదాయ నృత్య శోభ వైభవాన్ని చాటింది. నృత్య రూపకం ఆబాలగోపాలాన్నీ కట్టి పడేసింది. నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ 19వ వార్షికోత్సవం శనివారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జరి గింది. ఆంధ్రప్రదేశ్‌లో యునెస్కో వారి ఇంటర్నేషనల్ డ్యాన్ కౌన్సిల్ సభ్యత్వం,ఐఎస్ఓ 9001-2008 యోగ్యతా పత్రం కలిగిన తొలి సంస్థ నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ వ్యవస్థాపక అధ్యక్షులు, ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల జాతీయ మాసపత్రిక ముఖ్య సంపాదకుడు బత్తిన రంగ విక్రమ్ కుమార్(గౌడ్) సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచింది. సంస్థ వ్యవస్థాపక ప్రిన్స్‌పాల్ కేవీ లక్ష్మి శుష్రూషలో కూచిపూడి విద్యనభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు రసవత్తరమైన ప్రదర్శనల్లో ప్రేక్షక హృదయాలను కొల్లగొట్టారు. సూడగాని గీతా నారాయణ్, జేవీఎస్ సుధ అద్భుత నృత్య ప్రదర్శనలు ప్రేక్షకుల్ని సమ్మోహితుల్ని చేశాయి. అనంతరం ప్రదర్శించిన 'చెంచులక్ష్మి నృసింహ కల్యాణం' కూచిపూడి నృత్య రూపకాన్ని ఆద్యంతం రసవత్తరంగా సాగి ప్రేక్షకుల్ని రసడోలికల్లో తేలియాడించింది. జానపదుల్లో విశేష ప్రాచుర్యంలో ఉన్న ఈ కథ ఆధారంగా ఎన్ఎండీఏ అభ్యర్థన మేరకు ప్రాచీన గ్రంధాలను అధ్యయనం చేసి 'నంది' అవార్డు గ్రహీత రాంభట్ల నృసింహ శర్మ రచించారు. సంప్రదాయ కూచిపూడి, జానపద నృత్య రీతలు మేలు కలయికగా గంటన్నర నిడివిలో సాగిన ఈ ప్రదర్శన ఆద్యంతం ప్రేక్షకుల్ని అయస్కాంత క్షేత్రంలా కట్టిపడేసింది.

# ఏసిబి పేరుతో వచ్చే బెదిరింపులు నమ్మద్దు : డిఎస్పీ నాగేశ్వరరావు



విజయనగరం: అవినీతి నిరోధక శాఖ పేరుతో వచ్చే బెదిరింపు ఉత్తరాలను, ఫోనులను నమ్మవద్దని విజయనగరం ఎ.సి.బి డి.ఎస్పీ శ్రీ బి.వి.ఎస్ నాగేశ్వరరావుగారు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూకొంతమంది అసాంఘిక శక్తులు అక్రమంగా డబ్బులు సంపాదించే ఉద్దేశ్యంతో అవినీతి నిరోధక శాఖ పేరు గాని మరి ఇతర నిఘా వర్గాల పేరుగాని ఉపయోగించి ప్రభుత్వ ఉద్యోగుల పై దాడులకు పాల్పడతామని బెధి రింపు ఉత్త రాలు వ్రాసి వారిపై దాడులు చేయకుండా ఉండా లంటే తమ బ్యాంకు ఖాతాలలో డబ్బులు వేయమని బెదిరి స్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి నకిలీ ఉత్తరాలను, బెదిరింపులను నమ్మవద్దని తెలియ జేశారు. అటువంటి బెదిరింపు ఉత్తరాలు వచ్చినట్లయితే వెంటనే తమ దృష్టికి మరియు స్థానిక పోలీసుల దృష్టికి తీసుకు వచ్చి నట్లయితే, అటువంటి వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసు కొంటా మని తెలియజేశారు. విజయనగరం అవినీతి నిరోధక శాఖ అధికారులనుఫోన్ ద్వారా సంప్రదించాలంటే సెల్‌ఫోన్ నెంబర్లు 9440 446174 (డి.ఎస్పీ), 944044 6176(సి.ఐ), 9440 446179 (సి.ఐ) ల్యాండ్‌లైన్ నెం.08922-276404లకు ఫోన్ చేసి తెలియపర్చవచ్చునని, నేరుగా తెలియజేయా లంటే విజయనగరం కలక్టరేట్ వెనుక శ్రీదండుమారమ్మగుడి ప్రక్కన ఉన్న ఎ.సి.బి కార్యాలయానికి వచ్చి తెలియజేయవచ్చు నని తెలియ జేశారు.

# ప్రజారోగ్యంకోసమే పార్కుల అభివృద్ధి

**- మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ**



విజయనగరం : మానవ జీవితంలో ఆహ్లాదం, ఆనందం కలిగిం చేందుకు పార్కులు ఎంతో అవసరమని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. శుక్రవారం గాంధీపార్కును ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో ఆహ్లాదకరమైన వాతావరణం, స్వచ్ఛత కోసం ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహ్లాదం పంచేవిధంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో పార్కుల్లో మౌళిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. పార్కుల్లో వాకింగ్ ట్రాక్, జిమ్ పరికరాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణంలో ఉన్న పార్కుల చుట్టూ ప్రహారీ గోడలను నిర్మించడం జరిగిందన్నారు. పార్కుల నిర్వహణలో ప్రజలను కూడా భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రాంతాల్లో ఉండే పార్కులను అభివృద్ధి చేసు కునేందుకు కాలనీ అసోసియేషన్లు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. పార్కులన్నింటినీ కమ్యూనిటీ ప్రాపర్టీగా భావించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇ మత్స్యరాజు, ఎఇ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# రసరమ్యం.. స్వరాభిషేకం




విశాఖపట్నం : పాట కచేరి పులకింపజేసింది. సినీ సంగీతంలో లని రమణీయతకు అద్దం పట్టింది. శ్రీ లలిత కళా స్వరాభిషేకం సంగీతం సేవా సంస్థ ఆధ్వర్యాన శనివారం సాయంత్రం ప్రేమసమాజం ఆడిటోరియంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం శ్రవణానందం పంచింది. మధు, శిరీష పాడిన యవ్వనాల పువ్వులన్ని, మధు, జాస్మిన్ పాడిన పలికే మౌనమా, సురేష్‌తో కలిసి సింగారాల పైరుల్లోన హృద్యంగా ఆలపించిన తీరు ప్రేక్షకులను తన్మయత్వంలో తేలియాడించింది. ఎం.రమణి, వెంకట్రావు జంట పాడిన ప్రేమకు నీవే దేవుడవు, కోటేశ్వరరావుతో కలిసి ఇందిరర మందిర సుందర గీతాలు మృదుమధురంగా గానం చేసి రసహృదయాలను శృతి చేశారు. గణరమేష్, వాణి కలిసి పాడిన ఓ బంగరు రంగుల చిలకా.., మౌనమేలనోయి సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇంకా ఏ నావదేతీరమో, ఎంకొచ్చిందోయ్ మామా, గువ్వలాంటి చిన్నది, ఈ చెంపకు సెలవీయకు, వెల్లువచ్చే గోదారమ్మా, కుంకుమ పూసిన అనురాగం, దేవుడే ఇచ్చాడు.. వంటి చక్కటి గీతాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. కీబోర్డుపై సురేష్, తబలాపై కరుణ ప్రసాద్, ప్యాడ్స్‌పై బాబ్జీ ఆయా గీతాలకు అనుగుణమైన సంగీత సహకారం అందించి రక్తి కట్టించారు. వ్యాఖ్యాతగా సంస్థ అధ్యక్షులు ఉప్పాడ మధుసూధనరావు వ్యవహరించిన తీరు జనాల్ని ఉత్సాహాన్ని రేపాయి. తొలుత వికసం గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, సోషల్ మీడియా కార్యదర్శి సన్ మూర్తి తదితరులు పాల్గొని సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసించారు.

# పశు సంపద పరిరక్షణకోసం కృషి చేయండి

**ః జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్**



విజయనగరం : పశుసంపదను కాపాడి రైతుముఖంలో ఆనందం నింపాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ కోరారు. శనివారం ప్రపంచ పశువైద్య దినోత్సవ సందర్భంగా జెడ్పీ హాల్‌లో వేడుకలు నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ పశు సంపదే దేశ ఆర్థిక సంపద అని అన్నారు. రైతుకు మద్ధతు ఇచ్చే దిశగా అడుగులు వేయాలన్నారు. రైతుల సంక్షేమంపై దృష్టి పెట్టాలని, తద్వారా ప్రకృతి వ్యవసాయం సాధ్యపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, బాధ్యతతో నోరులేని మూగజీవాలకు పరిరక్షణ కల్పించాలని మానవ మనుగడకు అదే ఉపయోగ పడుతుందని అన్నారు. పశుసంవర్ధక శాఖ అసోసియేషన్ భవనానికి అవసరమైన స్థలం మంజూరు చేస్తామని వెల్లడించారు. వచ్చే ఏడు అక్కడ వేడుకలు జరగాలని అన్నారు. విశాఖపట్నం కస్టమ్స్ ప్రిన్సిపల్ కమీషనర్ డాక్టర్ డి.కె.శ్రీనివాస్ మాట్లాడుతూ నోరులేని జీవాలకు వాటిప్రవర్తన బట్టి వైద్యం అందించడం చాలా క్లిష్టమైన వృత్తి అని ప్రకృతితో ముడిపడిన వాటి అనారోగ్యాన్ని కాపాడే వృత్తిని చేపట్టిన వైద్యులు చేస్తున్న సేవలు శ్లాఘనీయ మన్నారు. ఈ సమావేశంలో గరివిడి పశువైద్య కళాశాల అసోసియేట్ డిన్ వెంకట్‌నాయుడు మాట్లాడుతూ వ్యాక్సినేషన్ వల్ల పశువ్యాధుల్లో వ్యాధులు తగ్గి వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. సమావేశంలో శాఖ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ ఎన్.మృణాళిని, శాస్త్రవేత్తలు, వైద్యులు వైద్యపర అంవాలతో కూడిన బుక్‌లెట్ విడుదల చేశారు. శాఖ జాయింట్ డైరక్టర్ నర సింహులు, జెడ్పీ సి.ఇ.ఓ టి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ సైంటిస్టు విజమధుసూదనరావు, రమణీ పుష్ప తదితరులు పాల్గొన్నారు.



**జైబీమ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంప్యూటర్స్, స్పోకెన్ ఇంగ్లీష్, బ్యూటీషియన్ కోర్సులు పాంప్లేట్స్‌ని 27వవార్డు మాజీ కార్పొరేటర్, సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్ వానపల్లి రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జైబీమ్ సంస్థ ఇటువంటి కార్యక్రమం చేయడం చాలా అభినందనీయమని, ఎంతోమంది ఈ కోర్సులు ద్వారా ఉపాధి పొందుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జైబీమ్ కన్వీనర్ & అవంతి కంప్యూటర్స్ డైరెక్టర్ ప్రకాష్, బ్యూటీషియన్ ఫ్యాకల్టీ, మీనాస్ బ్యూటీపార్లర్ అధినేత ఇందిర తదితరులు పాల్గొన్నారు.**

# చోరి కేసులో నిందుతురాలి అరెస్ట్

భీమునిపట్నం : పద్మనాభం నుండి తగరపువలస వచ్చేందుకు ఆటో లో ఈ నెల 26 న పూడి మంగమ్మ వస్తుండగా విజయ నగరం జిల్లా మెంబాల మండలం పిట్టాడ గ్రామం కు చెందిన గొర్లె ఏసుమణి (30) తగరపువలస లో అదే ఆటో ఎక్కింది తగరపువలస జంక్షన్ లో ఆటో అందరూ దిగిపోయారు కొంత సేపు తరువాత బ్యాగ్ చూడగా అందులోని మొత్తం ఐదు తూలాలు విలువ జేసే రెండుగాజులు, నల్లపూసలు కనిపించ లేదు దీనిపై బాధితురాలు భీమిలి పోలీసులు లకు పిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేసిన పోలీసులు అ దారిలో నిఘా పెట్టారు.గత నెల రోఅజులు గా అదే పాయింట్ లో ఎక్కుతున్న మహిళలను మఫ్టిలో పరిశీలిస్తున్న పోలీసులకు అక్కడే ఆటో దిగి నాలుగు అడుగుల దూరం లో ఉన్న జంక్షన్ లో దిగి పోతున్న నిందితురాలిని పోలీసులు గుర్తించారు ఆమెని అదుపు లోనికి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించింది దీనితో నింది తురాలు ఏసుమణి క్రైమ్ ఎస్ ఐ కె ,మధుసూదనరావు అరెస్ట్ చేసి ఆమె వద్ద వున్న ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

# ఈనెల 29న అంతర్జాతీయ నృత్యోత్సవం : నర్తనశాల అకాడమి డైరక్టర్



విజయనగరం: స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో ఈ నెల 29, 30వ తేదీల్లో ఆల్ ఇండియా డాన్స్ ఫెస్టివల్ మరియు నర్తల శాల అకాడమి(విజయనగరం) సంయుక్త నిర్వహణలో అంతర్జాతీయ నృత్యోత్సవం నిర్వహిస్తున్నామని నర్తనశాల డాన్స్ అకాడమి డైరక్టర్ డాక్టర్ భేరి రాధికారాణి తెలిపారు. శుక్రవారం ఇక్కడ జరిగిన ఒక ప్రేవేటు వసతి గృహంలోఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు.నర్తనశాల 20వ వార్షికోత్సవ సందర్భంగా ఈ ఉత్సవాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. విజయనగరంలో మొట్టమొదటిసారిగా అంతర్జాతీయ నృత్యోత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. భారత ప్రభుత్వ గుర్తించిన కూచిపూడి, భరతనాట్యం, కధక్, కధాకళి, మోహినీ ఆట్టం, ఒడిస్సీ, మణిపూరి నృత్యసంప్రదాయాలు ఆయా ఆప్రాల నర్తకీమణులచే ప్రదర్శించబడతాయన్నారు. 30వ తేదీన ప్రముఖ కూచిపూడి నాట్యకారిణి పద్మశ్రీ డాక్టర్ శోభానాయుడుకు సన్మానం, జీవితసాఫల్య పురస్కారం అందజేస్తామని తెలిపారు. కళాకారులు, కళా అభిమానులు అందరూ ఆహ్వానితులేనని, ప్రతి రోజు సాయంత్రం 6గంటలకు సభాకార్యక్రమం జరుగుతుందని అన్నారు. సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ వేంకటేశ్వరరావుమాట్లాడుతూ గత 20 ఏళ్ళుగా నృత్య అకాడమి ద్వారా రాధికారాణి చేస్తున్న సేవలు శ్లాఘనీయమన్నారు. ప్రముఖ న్యావాది నాలుగెస్సుల రాజు మాట్లాడుతూ కృషి, పట్టుదలతో ఆమె ఎంతో ఎదిగారని తెలిపారు. అకాడమి ఉపాధ్యక్షులు టి.ఎల్.ఎన్.మూర్తి, సి.హెచ్.సూర్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠనారాయణునికి ప్రత్యేక పూజలు

విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామ నారాయణంలో శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ నారా యణునికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు గావించారు. శ్రవణా నక్ష త్రాన్ని పురస్కరించుకుని శనివారం దేవాలయం ప్రధాన అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ వైకుంఠ నారాయణు నికి స్నపనము, అర్చన, పంచామృతాభిషేకాలు చేశారు.

# సంస్కృత కాలేజీలో బి.ఎ.ఓఎల్ కోర్సులు ప్రవేశం

విజయనగరం: మహారాజా ప్రభుత్వ సంస్కృత కాలేజీలో 2019-2020 విద్యా సంవత్సరానికి బిఎ, ఓఎల్ కోర్సులు ప్రవేశపెడుతున్నామని కళాశాల ప్రిన్సిపాల్ పెన్నేటి స్వప్నహైందవి తెలిపారు. ఐదేళ్ళ ఇంటిగ్రేడ్ కోర్సులు, సంస్కృతే, తెలుగులలో నిర్వహిస్తున్నామన్నారు.

కనీసం 10వ తరగతిఉత్తీర్ణత ఉండాలని, మే 23వ తేదీ లోగా కళాశాల తెరుచు సమయంలో 5 రూ.లు దరఖాస్తు రుసుం చెల్లించి 210 రూపాయలు ప్రవేశ రుసుంతో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఇతర వివరాలకు 87906 07303 నెంబరుకు సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## డివిజన్ స్థాయి అధికారులు

# అప్రమత్తముగా ఉండాలి

### ఫణి తుఫాను నేపధ్యములో ముందు జాగ్రత్తలు అవసరం

### - ఆర్డీవో జి.రాజకుమారి పత్రికా ప్రకటన ద్వారా వెల్లడి



కాకినాడ : ఫణి తుఫాను నేపధ్యములో ఈ నెల 29 నుండి జిల్లాలో తీర ప్రాంతము నందు భారీ వర్షాలు ఈదురు గాలులు వీచే అవాకాశము ఉన్నందున కాకినాడ డివిజన్ నందు తీర ప్రాంతములు అయిన ఉప్పాడ కొత్తపల్లి, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, కరప, మరియు తాళ్ళరేవు మండలాలకు సంబంధించి ఆర్.డి.ఓ జి.రాజకుమారి డివిజనల్ స్థాయి అధికారులు మరియు మండల ప్రత్యేక అధికారులు, రెవిన్యూ యంత్రాంగము అప్రమత్తముగా ఉండాలని ముఖ్యముగా సముద్ర తీర ప్రాంతములో ముఖ్యముగా విధ్యుత్ శాఖకు సంబంధించి విద్యుత్ స్ధంబములు ఉప్పాడ, తాళ్ళరేవు కాకినాడల నందు అందుబాటులో ఉంచాలని ఏ విధమైన పర్యాటకులను అనుమతించరాదని, ముఖ్యముగా మత్సకారులు సముద్ర ఉద్రృతి నేపద్యములో వేటకు వెళ్ళకుండా అప్రమత్తం చేసి తక్షణం వారిని వెనుకకు పిలుపించాలని తీర ప్రాంత మండల ప్రజానికానికి తుఫాను తీవ్రత సమాచారము గ్రామస్థాయిలో ఎప్పటికప్పుడు తెలియపరచాలని ముఖ్యముగా పునరావాస కేంద్రాల పరిశీలన, తాగు నీటికి ఇబ్బంది లేకుండా విధ్యుత్ సౌకర్యము పునరుద్ధరించుటకు జనరేటర్స్ ఏర్పాటు చేయాలని, అదేవిధముగా పశు నష్టము కలుగకుండా సురక్షిత ప్రాంతములకు తరలించాలని, ఏ విధమైన అంటు వ్యాదులు ప్రబలకుండా గ్రామ స్థాయిలో పూర్తిగా పారిశుధ్య పనులు చేపట్టాలని, బ్లీచింగు అందుబాటులో ఉంచాలని, భారీ వృక్షములు నేలకు వరిగినచో తొలిగించుటకు పవర్ కట్టర్లును అందుబాటులో ఉంచాలని అదేశించియున్నారు. తుపాన్ షెల్టర్స్ సిద్ధముగా ఉంచాలని, ఉద్యాన పంటలకు ఏ విధమైన నష్టము కలుగకుండా ముందస్తు సర్వే చేయాలని, సంబంధిత తుఫాను ప్రాంతములకు సమీపములో ఉన్న సాంఘిక సంక్షేమ మరియు వెనుక బడిన తరగతికి చెందిన హస్టల్స్ గుర్తించాలని, రెవిన్యూ, పోలీసు, వ్యవసాయ, మత్స్య శాఖ, రోడ్లు భవనములు, వైద్య ఆరోగ్య శాఖ, మరియు పశు సంవర్ధక శాఖలతో సమన్వయ పరుచుకొని అప్రమత్తముగా ఉండి, మండల స్ధాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని డివిజన్ స్థాయి అధికారులను అదేశించియున్నారు. ఫౌర సరఫరాల శాఖ వారు నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచాలని, ముఖ్యముగా డిజీల్, పెట్రోల్ నిల్వలు తగినంత పెట్రోల్ బంకులలో ఉంచాలని డివిజన్ స్థాయి సివిల్ సప్లయ్ సిబ్బందిని ఆదేశించడమైనదని, ఆదేవిధముగా మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని తహశీల్దార్లను ఆదేశించియున్నారు. రబీ నేపధ్యములో పంట నష్టం కలుగకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ వారిని ఆదేశించియున్నారు. కాకినాడ ఆర్.డి.ఓ కార్యాలయములో పోన్ నెంబరు. 0884-2368100 కూడిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని తెలిపియున్నారు.

## సౌత్ సెంట్రల్ షాపింగ్ మాల్లో కంచిపట్టు మందిరం ప్రారంభం

### : జబర్దస్త్ యాంకర్ అనసూయ రాకతో అభిమానుల కోలహాలం



పాయకరావుపేట : పాయకరావుపేట లోని సౌత్ సెంట్రల్ షాపింగ్ మాల్లో కంచిపట్ట మందిరం ను సినీ నటి, జబర్దస్త్ యాంకర్ అనసూయ శనివరం మధ్యాహ్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మల్ లో మనకు కావలసినవి అన్నీ వస్తువులు ఒకే చోట దొరకడం ఒక ప్రత్యేకత అన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో సమయం ఆదా చేసుకోవడానికి ఇటువంటి మాల్స్ ఎంతో ఉపయోగ పడతాయి అన్నారు. ఒకప్పుడు చీరలు అంటే అంత ఇష్టం ఉండేది కాదన్నారు. రాను రాను చీరల మీద ఇష్టం పెరిగిందన్నారు. దానికి కారణం అభిమానులే అని తెలిపారు. ఇప్పుడు నా దగ్గర చాలా చీరల కలెక్షన్స్ ఉన్నాయన్నారు. అభిమానులు కోరుకునేటట్టు ఉండడమే ఇష్టం అన్నారు.

**కిక్కిరిసిన షాపింగ్ మాల్ రోడ్డు**

సౌత్ సెంట్రల్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి సినీ నటి అనసూయ వస్తున్నారని తెలియడం తో జనం పోటెత్తారు. ఉదయం నుంచి ఆమె రాక కోసం వేలాది మంది ఎదురు చూశారు. ఆమె రాక కాస్త ఆలస్యమైన ఎటువంటి నిరాశ చెందకుండా ఓర్పుగా ఎదురు చూశారు. వేలాది గా తరలివచ్చిన అభిమానులను చూసి పట్టరాని సంతోషానికి లోనయ్యారు. విశాఖకు చాలా సార్లు వచ్చానని తెలిపారు. మీ అభిమానం ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరారు. సౌత్ సెంట్రల్ షాపింగ్ మాల్ అధినేత మామిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ షాపింగ్ మాల్లో వస్తువులు అన్ని సరసమైన ధరలకే లబించునని పేర్కొన్నారు. అనసూయ అభిమానులు, షాపింగ్ మాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ విభాగం దాడులు



మాకవరపాలెం: శనివారం విశాఖపట్నం విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ విభాగం వారు మాకవరపాలెం మండలం తామరము గ్రామం పరిధిలోని సర్వే నెంబర్ 61లో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేస్తుండగా మైన్స్ విభాగం అధికారులతో కలిసి దాడి చేసినారు.

ఈ దాడి లో మైన్స్ శాఖ నించి అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు సాగిస్తున్నట్లు గుర్తించారు. మొత్తం 2328 క్యూబిక్ మీటర్ల గ్రావెల్ అక్రమంగా తవ్వినట్లు నిర్ధారణ అయింది. ఇందుకు సంబంధించి తవ్వకాలకు ఉపయోగిస్తున్న ఒక టాటా హితాచి మెషిన్ మరియు గ్రావెల్ని తోలుతున్న మూడు లారీలను స్వాధీనం చేసుకున్నారు. హితాచి మెషిన్ ఆపరేటర్ కె.బాలరాజు, లారీ డ్రైవర్స్ ఎస్.కె. బసిరుద్దీన్, కె.అప్పల నాయుడు, ఎస్.రాంబాబు మరియు హితాచి మెషిన్ ఓనర్ అల్లు నరసింహ మూర్తి, లారీల ఓనర్ పి. శ్రీను లను అదుపులోకి తీసుకుని విచారించారు. ఇందుకు సంబంధించి వెహికల్ రూల్స్ ప్రకారం మైన్స్ శాఖ వారు కేసు నమోదు పరుస్తున్నారు. ఈ దాడులలో విజిలెన్స్ సిఐ మల్లికార్జున రావు, మైన్స్ విభాగం టెక్నీకల్ అసిస్టెంట్ .శ్రీనివాస రావు, తామరం గ్రామ ఇంచార్జి వి.ఆర్.ఓ. కె.అప్పారావు, మాకవరపాలెం పోలీసు స్టేషన్ ఇంచార్జి ఎస్.ఐ.. కె.సుధాకర్ రావు పాల్గొన్నారు.

### సర్వీస్ బ్యాలెట్లు ఇ.టి.పి.బి.ఎస్.లో

# మార్చి 30 నే అప్లోడ్ చేశాం

విశాఖపట్నం : దేశ వ్యాప్తంగా తివిధ దళాల్లో పనిచేసే జిల్లాకు చెందిన సైనిక సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా ఇ.టి.పి.బి.ఎస్.లో మార్చి 30 నే నియోజక వర్గాల వారీగా సర్వీస్ బ్యాలెట్లను అప్లోడ్ చేశామని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్ స్పష్టంచేశారు. వాస్తవాలు తెలుకోకుండా జిల్లా యంత్రాంగం పై అభాండాలు వేయడం సమంజంసం కాదనే ఆవేదనను ఆయన వ్యక్తంచేశారు. భీమిలి శాసన సభ నియోజకవర్గం పరిధిలో వై.ఎస్.ఆర్.సి.పి. అభ్యర్థిగా పోటీ చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాజీ సైనిక సంఘం సభ్యులతో శనివారం ఆయనను కలిసి సందర్భంగా ఈ విషయాన్ని వ్యక్తంచేశారు.

త్రివిధ దళాల్లో పనిచేసే సైనిక సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకై భారత ఎన్నికల సంఘం ఈ ఏడాదే తొలిసారిగా ఎలక్ట్రానిక్ ట్రాన్సఫర్ పోస్టల్ బ్యాలెట్ సిస్టంను (ఇ.టి.పి.బి.ఎస్.) అమల్లోకి తెచ్చిందన్నారు. ఓటు హక్కు వినియోగించుకొనేందుకు దరఖాస్తుచేస్తుకున్న వారి వివరాలు ఈ పోర్టల్ లో ఉన్నాయన్నాయన్నారు. జిల్లాలో మొత్తం సర్వీసు ఓటర్లు 6 వేల 943 మంది ఉన్నారని, ఇందులో భీమిలిలో 1,199 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. 6 వేల 943 మంది సర్వీసు ఓటర్ల జాబితాను ఈ పోర్టల్ నుండి డౌన్లోడ్ చేశామన్నారు. నియోజక వర్గాల వారీగా రూపొందించి బ్యాలెట్ పేపర్లను సంబందిత రిటర్నింగ్ అధికారులే మార్చి 30 నే ఈ పోర్టల్లో అప్లోడ్ చేశారన్నారు. అయితే సంబంధిత యూనిట్ కమాండింగ్ ఆఫీసర్లు బ్యాలెట్ పేపర్లను డౌన్ లోడ్ చేసుకొని వారి ఆధీనంలో పనిచేసే సైనిక ఉద్యోగులు అందరికీ అందజేయాల్సిన భాద్యత ఉందన్నారు. ఒక వేళ అందకపోతే సైనిక ఉద్యోగులే వారి కమాండింగ్ అధికారిని అడిగి పొందాల్సి ఉందన్నారు. అందిన బ్యాలెట్ పేపర్లు సద్వినియోగం చేసుకొంటూ పో స్టేజీ లేకుండానే



సర్వీస్ ఓటర్లను ఉచితంగా పోస్టుద్వారా పంపించుకొనే అవకాశం సైనిక ఉద్యోగులపై ఉందన్నారు. ఈ ప్రక్రియలో తమ ప్రమేయం ఏమీ లేదన్నారు.

భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనల మేరకు జిల్లా ఎన్నికల అధికారిగా తాను చేయాల్సినదంతా చేశానన్నారు. అయితే వాస్తవాలు తెలుసు కోకుండా అభాండాలు వేయడం సరికాదన్నారు.

## ఘనంగా

## శ్రీ సత్యదేవుని ప్రాకారసేవ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం స్వామివారి ప్రాకారసేవ అత్యంత ఘనంగా జరిగింది.ఉదయం 8 గం.లకు స్వామి,అమ్మవార్లను పల్లకిలో ఉంచి స్వామివారి ఆలయం ప్రధాన రాజగోపురం చుట్టూ భక్తుల గోవిందనామాల మధ్య ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో ఈవో ఎం.వి.సురేష్ బాబు,ఏసి ఈరంకి.జజగన్నాధరావు, పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు, ఆలయ సూపరింటెండెంట్ కె.సతీష్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్వామి,అమ్మవార్లను మెట్ల మార్గం ద్వారా కొండదిగువకు తోడ్కొని వచ్చి అనంతరం వెండి పల్లకిలో గ్రామోత్సవం నిర్వహించారు.

## రహదారిపై గొయ్యిలు పూర్చండి మహాప్రభో!



అన్నవరం.....తూ.గో.జిల్లా అన్నవరం సుబ్బరాయపురం సాయిబాబా గుడి వద్ద ప్రధాన రహదారిపై గత కొంతకాలంగా రోడ్డు మధ్యలో చిన్న గొయ్యి గా యేర్పడి ఇప్పుడు పెద్ద గొయ్యి గా మారింది.గతంలో తగు అధికారులకు మీడియా పూర్వకంగా తెలియపరచగా అధికారులు ఆ గోతులో ఇసుక వేసి పైన బూడిద జల్లి చేతులు దులుపేశారు.అన్నవరం రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రం కావున నిత్యం ఎంతో మంది భక్తులు ద్విచక్ర వాహనాల పై వెళ్తూ,వస్తూ ఇబ్బందులు పడుతున్నారు.అదేవిధంగా వర్షం వస్తే ఇంక నీరుతో నిండడం వలన ఆ రంధ్రము కనపడక ఎన్నో వాహనాలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అదే రోడ్డు పై సంబంధిత అధికారులు వెళ్తూ చూసి చూడనట్లు వెళ్లడమే తప్ప దానిపై దృష్టి సాధించడం లేదు. ఇకనైనా పూర్తి పరిష్కారం చేస్తారని గ్రామస్తులు కోరుతున్నారు.

## స్మార్ట్ సిటీలో

## ట్రాఫిక్ సమస్యలపై సమీక్ష

కాకినాడః స్మార్ట్ సిటీలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు అవసరమని, ఈ మేరకు ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టాలని కలక్టర్ కార్తి కేయ మిశ్రా ఆదేశించారు. శనివారంనాడు కాకినాడ కలక్టరేట్ లో కాకినాడ స్మార్ట్ సిటీ ట్రాఫిక్ నియంత్రణ పై మున్సిపల్ కమీషనర్ కె.రమేష్, ట్రాఫిక్ డిఎస్ బి.రామకృష్ణలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న కాకినాడ స్మార్ట్ సిటీలో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడడానికి ప్రత్యేక చర్యలు అవసరమని,ఈ మేరకు ట్రాఫిక్ ప్లాన్ ను రూపొందించాలని కలక్టర్ సూచించారు. సర్పవరం జంక్షన్ నుండి భానుగుడికి వచ్చే మార్గంలో వాహనాల పార్కింగ్ కోసం ట్రాఫిక్ పాయింట్లను గుర్తించాలని కలక్టర్ సూచించారు. కాకినాడ స్మార్ట్ రోడ్డులో వాహనాల పార్కింగ్ వైట్ మార్కింగ్లోపలే వుండాలని, పార్కింగ్ నిబంధనలను అతిక్రమిస్తే రూ.500 జరిమానా విధించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక డ్రైవ్ ను ట్రాఫిక్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కాకినాడ భానుగుడి జంక్షన్ లో ట్రాఫిక్ నియంత్రణ ఆదర్శవంతంగా వుండాలని, ఈ జంక్షన్లో జీబ్రా లైన్లు ఏర్పాటు, వాటికి ముందు స్టాప్ ఇండికేటర్లు ఏర్పాటు చేయాలని, ఈ జంక్షన్ లో లైటింగ్ సౌకర్యం పెంచాలని కూడా కలక్టర్ సూచించారు. సిటీలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం మున్సిపల్ కమీషనర్ మరియు ట్రాఫిక్ డిఎస్పి సంయుక్తంగా పర్యటించి అవసరమైన చర్యలు చేపట్టాలని, ఈ చర్యలను మే 2వ తేదీ లోగా పూర్తి చేయాలని కలక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు.

## నర్సీపట్నంలో ఈదురు

## గాలులతో వర్షం



నర్సీపట్నం : విశాఖపట్నం జిల్లా నర్సీపట్నంలో శనివారం సాయంత్రం ఈదురు గాలులు, వర్షం బీభత్సం సృష్టించాయి. శుక్రవారం సాయంత్రం దాదాపు అరగంటపాటు తీవ్రమైన గాలులు వీచడంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గాలి తీవ్రతకు అయ్యన్నకాలనీ, అయ్యన్నపాలెం తదితర ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయి. తీవ్రమైన గాలి కారణంగా పలు చోట్ల మామిడికాయాలు నేల రాలాయి.

## ఈ నెల 11, 12 తేదీలలో దోమల నివారణకు మాస్ సర్వయిలెన్స్

### - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : జివిఎంసి పరిధిలోని అన్ని వార్డులలో మే 11, 12 తేదీలలో దోమల ఉత్పత్తి నివారణకు మాస్ సర్వయిలెన్స్ ప్రత్యేక కార్యాచరణ ద్వారా నిర్వహించనున్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాల్లో సీజనల్ వ్యాధులు, వెక్టర్ బోర్న్ వ్యాధుల నివారణపై శనివారం సమీక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి వార్డుకు, జోన్కు ప్రత్యేక అధికారుల నియమాకం, పర్యవేక్షణ ద్వారా గత సంవత్సరంతో పోల్చితే 50 శాతం తగ్గుముఖం పట్టినట్లు తెలిపారు. శానిటరీ వర్కరునుండి ప్రతి ఒక్కరు అపప్రమత్తతతో వ్యవహరించి వ్యాధుల నివారణకు చొరవ చూపాలని పేర్కొన్నారు. వార్డు ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటలవరకు వార్డులలో పర్యటించి వారు గుర్తించిన అంశాలను ఎప్పటికప్పుడు ఏడిసి (జెన్) సిఎంఓహెచ్లకు తెలియజెప్పాలని కోరారు. గుర్తించిన హై రిస్క్ ప్రాంతాలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఫాగింగ్, స్ప్రేయింగ్కు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. మే 31వ తేదీ నాటికి మురుగునిల్వ, ఓపెన్ సైట్స్ గుర్తించి స్వచ్ఛతకు దోహదపడాలని కోరారు. అన్ని ముందుజాగ్రత్తలు తీసుకోవాలని, ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రతి ఇంటికి చైతన్యవంతం చేయాలని పి.డి. యుసిడి డి.శ్రీనివాస్కు ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు.

ప్రజలకు తెలియజెప్పాలని, ఆచరించకుంటే జరిమానా, వాటర్ కనెక్షన్ తొలగించడం ద్వారా ప్రాధాన్యత తెలియజెప్పాలని సూచించారు. మన ఇల్లు, మన వీధి, మన వార్డు, మన జోన్, మన నగరం స్వచ్ఛ నగరం, ఆరోగ్య నగరంగా రూపొందించడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై ఆరోగ్య విశాఖకు దోహదపడాలని కోరారు.

సమావేశంలో ఏడిసి (జెన్) జి.వి.వి.ఎస్.మూర్తి, సిఎంఓహెచ్ డా॥ ఎ.హేమంత్, డిసిఆర్ ఆర్.సోమనారాయణ, యుసిడి పిడి డి.శ్రీనివాసన్, ఎస్ఇ ప్రసాదరాజు, ఎంటమాలజిస్ట్ కళ్యాణ్ ప్రసాద్, జియాలజిస్ట్ పైడిరాజు, అందరు జోనల్ కమిషనర్లు, ఎఎంఓహెచ్లు, ఇఇలు, ఎపిడిలు, ఎసిపిలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి

## ఆర్థిక సహాయం



ములగాడ: పారిశ్రామిక ప్రాంతం 49వ పరిధిలోగల దుర్గానగర్ ఇటీవల మృతి చెందిన ఈశ్వరరావు కుటుంబ సభ్యులకు 49 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మజ్జి మాలి నాయుడు చేతుల మీదగా మృతుని కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సహా యం నిత్యవసర వస్తువులు అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా వారిని ఆదుకుంటామని మృతుని కుటుంబానికి ఎప్పుడు నా సహాయ సహకారాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లో గ్రామ సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# మళ్లీ షార్ట్ కవరింగ్

## -336 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్
## -39 వేల మార్క్‌ను దాటిన సూచీ

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ కోలుకున్నాయి. అంతర్జాతీయ మార్కె ట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 75 డాలర్ల దిగువకు పడిపోవడంతో మదుపరుల్లో సెంటిమెంట్ ఆశావాదంగా తయారైంది. ఇప్పటి వరకు ప్రకటించిన బ్లూచిప్ సంస్థల ఆర్థిక ఫలితాలు ఆశవాదంగా ఉండటం సూచీలు పుంజుకోవడానికి పరోక్షంగా దోహదం చేశాయి. మరోవైపు రూపాయి బలపడటం, ఈక్విటీ మార్కెట్లలోకి విదేశీ పెట్టుబడులు కొనసాగుతుండటం కూడా సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. తీవ్ర ఊగిసలాట మధ్య ప్రారంభమైన సూచీలు సమయం గడుస్తున్న కొద్దీ లాభాల బాట పయనించాయి. మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 336.47 పాయింట్లు(0.87 శాతం) లాభపడి 39,067.33 వద్ద స్థిరపడగా, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 112.85 పాయింట్లు అందుకొని 11,754.65 వద్ద స్థిరపడింది. ఈ వారంలో స్టాక్ మార్కెట్లు దిద్దుబాటుకు గురయ్యాయి. 72 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్, నిఫ్టీ కేవలం 1.85 పాయింట్లు లాభపడింది. టాటా స్టీల్ అత్యధికంగా 6.67 శాతం లాభపడి సెన్సెక్స్ పుంజుకోవడానికి దోహదపడింది. యాక్సిస్ బ్యాంక్ కూడా 2.61 శాతం పెరిగింది. వీటితోపాటు ఐసీఐసీఐ బ్యాంక్, టీసీఎస్, ఎస్‌బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కొటక్ బ్యాంక్, హెచ్‌యూఎల్, ఎన్‌టీపీసీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, సన్‌పార్మా, హెచ్‌సీఎల్ టెక్, బజాజ్ ఫైనాన్స్, ఎల్ అండ్ టీ, ఐటీసీల షేర్లు మూడు శాతానికి పైగా లాభపడ్డాయి. మరోవైపు టాటా మోటర్స్, బజాజ్ ఆటో, మారుతి, భారతీ ఎయిర్‌టెల్, కోల్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, వేదాంతల షేర్లు మూడు శాతం వరకు తగ్గాయి. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం, రూపాయి మరింత బలోపేతం కావడం దలాల్ స్ట్రీట్‌లో సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని మార్కెట్ విశ్లేషకులు వెల్లడించారు. రంగాలవారీగా చూస్తే మెటల్, బ్యాంకెక్స్, ఆయిల్ అండ్ గ్యాస్, ఐటీ, ఇంధనం, టెక్ రంగాలకు చెందిన షేర్లకు మదుపరుల నుంచి స్పందన లభించగా..ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్, టెలికం రంగాల షేర్లు మాత్రం నష్టపోయాయి.




**ఎట్టకేలకు కోలుకున్న రూపాయి**

వరుసగా నాలుగు రోజుల పాటు భారీగా పతనమైన రూపాయి ఎట్టకేలకు కోలుకున్నది. ఆరు నెలల గరిష్ఠ స్థాయికి చేరుకున్న ఇంధన ధరలు శాంతించడంతో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 23 పైసలు లాభపడి 70.02 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను చొప్పించడం, దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీగా పుంజుకోవడం రూపాయికి కలిసొచ్చింది. 70.12 వద్ద ప్రారంభమైన డాలర్-రూపాయి ఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 69.97 గరిష్ఠ స్థాయిని తాకింది. చివరకు నిన్నటి ముగింపుతో పోలిస్తే 23 పైసలు లాభపడి 70.02 వద్ద ముగిసింది. గురువారం మారకం విలువ 39 పైసలు పతనం చెంది ఆరు వారాల కనిష్ఠ స్థాయి 70.25కి పడిపోయిన విషయం తెలిసిందే. మొత్తంమీద ఈ వారంలో రూపాయి 67 పైసలు కోల్పోయింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధర 2 శాతం తగ్గి 72.86 డాలర్లకు పరిమితమవడం కరెన్సీకి అనూహ్యంగా డిమాండ్ నెలకొందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు.

**తగ్గుముఖంపట్టిన ఫారెక్స్ రిజర్వులు**

గడిచిన కొన్ని వారాలుగా భారీగా పెరిగిన ఫారెక్స్ రిజర్వులు తగ్గుముఖం పట్టాయి. ఏప్రిల్ 19తో ముగిసిన వారంలో ఫారెక్స్ రిజర్వులు 449.2 మిలియన్ డాలర్లు తగ్గి 414.147 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్లు రిజర్వు బ్యాంక్ తాజాగా విడుదల చేసిన నివేదిక వెల్లడించింది.

అంతక్రితం వారంలో రిజర్వులు 1.105 బిలియన్ డాలర్లు పెరిగి 414.886 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. విదేశీ మారకం రూపంలో ఉన్న ఆస్తుల విలువ హారతి కర్పూరంలా కరిగిపోవడంతో మొత్తం రిజర్వులపై ప్రభావం చూపాయి. ఈ వారంలో ఫారిన్ కరెన్సీ ఆస్తుల విలువ 728.60 మిలియన్ డాలర్లు తగ్గి 386.033 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

డాలర్‌తో పోలిస్తే ఇతర కరెన్సీలైన యూరో, పౌండ్, యెన్‌లు బలపడటం విశేషం.

ఏప్రిల్ 13, 2018న ఫారెక్స్ రిజర్వులు రికార్డు స్థాయి 426.028 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఆ తర్వాతి క్రమంలో భారీగా తగ్గిన రిజర్వులు..ఇటీవల కాలంలో మళ్లీ పెరుగడం ఆరంభించింది. 23.303 బిలియన్ డాలర్లుగా ఉన్న గోల్డ్ రిజర్వుల్లో ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదు.

# హీరో 1,600 శాతం డివిడెండ్

## -క్యూ4లో 25 శాతం క్షీణించిన లాభం
## -కంపెనీని దెబ్బతీసిన విక్రయాలు

న్యూఢిల్లీ: ద్విచక్ర వాహన తయారీలో అగ్రగామి సంస్థయైన హీరో మోటోకార్ప్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. మార్చి 31తో ముగిసిన మూడు నెలల్లో కంపెనీ నికర లాభం 24.5 శాతం గండిపడి రూ.730 కోట్లకు పరిమితమైంది. అమ్మకాలు అంతకంతకు పడిపోవడం లాభాలపై ప్రతికూల ప్రభావం చూపిందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. 2017-18 ఏడాది ఇదే కాలానికి సంస్థ రూ.967.40 కోట్ల లాభాన్ని గడించింది. లాభాల్లో ఎదురుదెబ్బలు తగిలిన సంస్థకు..మరోవైపు ఆదాయంలోనూ తీవ్ర నిరాశనే ఎదురైంది.

జనవరి-మార్చి మధ్యకాలంలో కంపెనీ నిర్వహణ ఆదాయం రూ.8,564.04 కోట్ల నుంచి రూ.7,884.96 కోట్లకు పడిపోయింది.

గడిచిన త్రైమాసికానికిగాను కంపెనీ 17,81,160 యూనిట్ల బైకులను మాత్రమే విక్రయించింది.


2017-18 ఏడాది ఇదే సమయంలో అమ్ముడైన 20,01,595 యూనిట్లతో పోలిస్తే 11.1 శాతం తగ్గాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం మొత్తానికి రూ.33,650.54 కోట్ల(2.36 శాతం క్షీణత) ఆదాయంపై నికర లాభం ఏడాది ప్రాతిపదికన 8.45 శాతం తగ్గి రూ.3,384.87 కోట్లకు పరిమితమైంది. రికార్డు స్థాయి 78,20,745 బైకులను విక్రయించినప్పటికీ ఫలితాల్లో మాత్రం నిరాశే ఎదురైంది.

అయితే, రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.32 లేదా 1,600 శాతం తుది డివిడెండ్‌ను బోర్డు ప్రతిపాదించింది.

జనవరి 31, 2019న సంస్థ రూ.55 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది కూడా. మొత్తంమీద ఈ ఏడాది వాటాదారులకు 4,350 శాతం డివిడెండ్ రూపంలో పంచింది.


ఈ సందర్భంగా హీరో మోటోకార్ప్ చైర్మన్ పవన్ ముంజల్ మాట్లాడుతూ..తీవ్ర ఇబ్బందుల పరిస్థితిల్లోనూ 78 లక్షల బైకులను విక్రయించినట్లు, మార్కెట్ పరిస్థితులు నిరుత్సాహకరంగా ఉన్నప్పటికీ మెరుగైన ప్రదర్శణ గావించినట్లు చెప్పారు. స్వల్పకాలంపాటు ద్విచక్ర వాహన పరిశ్రమకు ఇబ్బందులు తప్పవని, కేవలం పండుగ సీజన్‌లో మాత్రం మెరిసే అవకాశం ఉంటుందన్నారు. 2019-20 రెండో అర్థభాగంలో వాహన అమ్మకాలు రెండంకెల స్థాయిలో వృద్ధిని నమోదు చేసుకోనున్నదని ఆయన అంచనావేస్తున్నారు. ఏప్రిల్ 1, 2020 నుంచి అమలులోకి రానున్న బీఎస్-6 ప్రమాణాలకు అనుగుణంగా వాహనాలను రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేరు ధర స్వల్పంగా తగ్గి రూ.2,604.15 వద్ద స్థిరపడింది.

# పోర్చుగల్‌లో మన్మథలీలలు



నాగార్జున కెరీర్‌లో మన్మథుడు (2002) చిత్రానికి ఎంతో ప్రత్యేకత ఉంది. గిలిగింతలు పెట్టే హాస్యం, చక్కటి భావోద్వేగాల కలబోతగా ఈ సినిమా ప్రేక్షకుల్ని అమితంగా ఆకట్టుకుంది. ఇప్పుడీ చిత్రానికి మన్మథుడు-2 పేరుతో సీక్వెల్‌ను రూపొందిస్తున్నారు. నాగార్జున కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. రకుల్‌ప్రీత్‌సింగ్ కథానాయిక. మనం ఎంటర్‌ప్రైజెస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ పతాకాలపై నాగార్జున, పి.కిరణ్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోర్చుగల్‌లో చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సినిమాకు సంబంధించిన స్టిల్స్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఇందులో నాగార్జున ట్కస్టైలిష్‌లుక్స్‌తో ఆకట్టుకుంటున్నారు. నవమన్మథుడిలా మంచి ఫిట్‌నెస్‌తో నాగ్ లుక్స్ అదిరిపోయాయని అభిమానులు ప్రశంసిస్తున్నారు. నాగార్జున, రకుల్‌ప్రీత్‌సింగ్ మధ్య చక్కటి కెమిస్ట్రీ పండిందని అంటున్నారు. ఇదిలావుండగా షూటింగ్ విరామంలో రకుల్‌ప్రీత్‌సింగ్‌తో కలిసి జిమ్‌లో వర్కవుట్ చేస్తున్న వీడియోను నాగార్జున ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు. దీనికి నెటిజన్ల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తున్నది. లక్ష్మి, వెన్నెల కిషోర్, రావు రమేష్, నాజర్, ఝాన్సీ, దేవదర్శిని తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఎమ్.సుకుమార్, స్క్రీన్‌ప్లే: రాహుల్ రవీంద్రన్, సత్యానంద్, సంగీతం: చేతన్ భరద్వాజ్.







# చిత్రభాను

## సరికొత్త కాన్సెప్ట్!



రెండేళ్లుగా మంచి విజయం కోసం ఎదురుచూస్తున్నారు నితిన్. ప్రస్తుతం ఆయన భీష్మ చిత్రంలో నటిస్తున్నారు. వెంకీ కుడుముల (ఛలో ఫేమ్) దర్శకుడు. చిత్రీకరణ జరుగుతున్నది. దీనితో పాటు చంద్రశేఖర్ యేలేటి దర్శకత్వంలో నితిన్ ఓ చిత్రంలో నటించబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను మే నెలలో సెట్స్‌మీదకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రకుల్‌ప్రీత్‌సింగ్ కథానాయికగా నటించనుంది. కథాంశాలపరంగా నవ్యతకు, ప్రయోగాలకు పెద్దపీట వేసే దర్శకుడు చంద్రశేఖర్ ఏలేటి..నితిన్ సినిమాలో ఓ ఆసక్తికరమైన అంశాన్ని స్పృశించబోతున్నారని తెలిసింది. ఇటీవలకాలంలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తున్న అవయవదానం గురించి ఈ సినిమాలో ప్రత్యేకంగా చర్చించబోతున్నారని చెబుతున్నారు. అవయవదానం నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు సినిమాలో భావోద్వేగభరితంగా సాగుతాయని సమాచారం.

## హద్దులు దాటను!



బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి నేను వ్యతిరేకం. ఇప్పటివరకు పరిమితులు దాటి ఎప్పుడూ గ్లామర్ పాత్రలు చేయలేదు. వ్యక్తిగతంగా అలాంటి పాత్రలకు నేను సరిపోను అని తెలిపింది కాజల్. పన్నెండేళ్ల సినీ ప్రయాణంలో తెలుగు, తమిళ భాషల్లో సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌గా పేరుతెచ్చుకున్న కాజల్‌కు బాలీవుడ్‌లో మాత్రం చుక్కెదురైంది. హిందీలో కాజల్ నటించిన సింగం, స్పెషల్ ఛబ్బీస్ చిత్రాలు విజయవంతమైనప్పటికి ఆమెకు సరైన అవకాశాలు దక్కలేదు. బాలీవుడ్‌లో పునరాగమనం చేసేందుకు కాజల్ ప్రస్తుతం ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీటి గురించి కాజల్ మాట్లాడుతూ బాలీవుడ్‌లో అవకాశాలు వస్తున్నాయి. కానీ ఇదివరకు చేసిన పాత్రలను పోలి ఉండటంతో ఆ సినిమాల్ని తిరస్కరిస్తున్నాను. గ్లామర్ పాత్రలతో చాలా మంది సంప్రదిస్తున్నారు. ఎలాంటి పాత్రలు చేయాలో, వాటిలో నాకు సరిపోయేవి ఏమిటో నిర్ణయించుకున్న తర్వాతే సినిమాల్లోకి వచ్చాను.

ఆ పరిమితులు ఎప్పుడూ దాటను. గ్లామర్ పాత్రల కోసం నా వ్యక్తిత్వాన్ని మార్చుకోను. హిందీలో అభినయానికి ఆస్కారం ఉన్న ఛాలెంజింగ్ పాత్ర దొరికితే తప్పకుండా నటిస్తాను. సంజయ్‌లీలాభన్సాలీ, అయాన్ ముఖర్జీ లాంటి ప్రతిభావంతులైన దర్శకులతో పనిచేయాలన్నది నా చిరకాల కోరిక. వారి సినిమాలు చూడటమే కాదు నటించడానికి ఇష్టపడతాను. వారితో పనిచేసే అవకాశం వస్తే పారితోషికాన్ని తగ్గించుకొని మరి నటిస్తాను అని తెలిపారు. ప్రస్తుతం తెలుగులో తేజ దర్శకత్వంలో రూపొందుతున్న సీత సినిమాలో నటిస్తున్నది కాజల్.

## గుణ 369 కహాని..

కార్తికేయ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రానికి గుణ 369 అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమా ద్వారా అర్జున్ జంధ్యాల దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. స్ప్రింట్ ఫిలిమ్స్, జ్ఞాపిక ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై అనిల్ కడియాల, తిరుమల్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ ఈ నెల 29నుంచి మే15 వరకు ఒంగోలులో భారీ షెడ్యూల్ చేయబోతున్నాం. దాంతో ఒక పాట మినహా చిత్రీకరణ పూర్తవుతుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుతున్నాం. సినిమాలో కథానాయకుడి పేరు గుణ. టైటిల్‌లో 369 అంకె ఏమిటన్నది తెరపై చూస్తేనే ఆసక్తికరంగా ఉంటుంది. ఇటీవల క్రొయేషియాలో రెండు పాటలు తీశాం అన్నారు. నిజ జీవిత సంఘటనల ఆధారంగా దర్శకుడు ఈ ప్రేమకథను తయారుచేసుకున్నాడు. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. యువతరాన్ని ఆకట్టుకుంటుంది. కార్తికేయ పాత్ర చిత్రణ వినూత్నంగా ఉంటుంది. ఆర్.ఎక్స్.100 తర్వాత మరో విభిన్నమైన కథతో కార్తికేయ ప్రేక్షకుల్ని అలరించబోతున్నారు అని నిర్మాతలు తెలిపారు. సినిమాలో ప్రతి సన్నివేశం రియలిస్టిక్‌గా సాగుతుందని హీరో కార్తికేయ తెలిపారు. ఈ



చిత్రానికి కెమెరా: రామ్, ఆర్ట్: జీయమ్ శేఖర్, ఎడిటర్: తమ్మిరాజు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: శివ మల్లాల.

## బాండ్ 25వ సినిమా!



పరిశోధనాత్మక ఇతివృత్తాలు, భారీ యాక్షన్ హంగులతో జేమ్స్‌బాండ్ చిత్రాలు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకాదరణను చూరగొన్నాయి. ఈ బాండ్ సిరీస్‌లో ఇరవై ఐదో చిత్రం రాబోతున్నది. డానియల్ క్రేగ్ అయిదోసారి జేమ్స్‌బాండ్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి క్యారీ జోజీ దర్శకత్వం వహిస్తున్నారు. బొహిమియాన్ రాప్సోడీ చిత్రానికి గాను ఇటీవలే ఉత్తమ నటుడిగా ఆస్కార్ పురస్కారాన్ని అందుకున్న రమీ మలేక్ ఈ సినిమాలో విలన్‌గా నటిస్తున్నారు. గురువారం లైవ్ స్ట్రీమింగ్ ద్వారా నటీనటుల వివరాల్ని చిత్రబృందం ప్రకటించింది. జేమ్స్‌బాండ్‌గా డానియల్ క్రేగ్ నటిస్తున్న చివరి చిత్రమిది. శాస్త్రవేత్తలను కిడ్నాప్ చేసిన ఓ అజ్ఞాత శత్రువు కోసం బాండ్ సాగించే అన్వేషణ నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఈ నెల 28నజమైకాలో ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకానుంది.

### అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో

# అందరూ కృషి చేయాలి

- దేశాభివృద్ధి తప్పక సాధ్యమౌతుంది
- వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్



శనివారం 3 వ వార్డ్ పరిధిలోని ఇందిరానగర్ లో 128 వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యొక్క స్ఫూర్తితో అందరూ పనిచేయాలని, దేశ, ప్రజలందరి అభివృద్ధి కోసం అంబేద్కర్ సూచనలు సలహాలు పాటించాలని కోరారు కార్యక్రమంలో కనకరాజు, కె.ఆర్.వి. ప్రసాద్, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో తిరిగే అర్హత మీకు లేదు

- మీరంతా ఉండాల్సింది తీహార్ జైలులోనే
- ధైర్యం ఉంటే మీడియా ముందుకు వచ్చి మాట్లాడు
- వైకాపా నేత విజయసాయిరెడ్డిపై
- మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపాటు




విజయవాడ : పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరుగుతుందంటూ వైకాపా నేత విజయసాయిరెడ్డి ట్విటర్‌లో ఆరోపణలు చేయడంపై మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. విజయసాయిరెడ్డికి ధైర్యం ఉంటే మీడియా ముందుకు వచ్చి మాట్లాడాలని సవాలు విసిరారు. వైకాపా అధినేత జగన్, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిలకు ప్రజాక్షేత్రంలో తిరిగే అర్హత లేదని.. వీరు ఉండాల్సింది తీహార్ జైలులోనేనని మంత్రి అన్నారు. ఆర్థిక ఉగ్రవాది, నేరస్థుడు, ఏ-2 ముద్దాయి అయిన రాజ్యసభ సభ్యుడు నాలుగు వారాలు ఓపిక పడితే తేలుస్తానంటూ ట్విట్టర్ వేదికగా చేసిన వ్యాఖ్యలపై విజయవాడ తెదేపా కార్యాలయంలో మంత్రి ఉమ మీడియా సమావేశం నిర్వహించారు. అధికారులు, గుత్తేదారులు తమకు దస్త్రాలు తెచ్చి ఇస్తున్నారంటూ విజయసాయిరెడ్డి చెబుతున్నారని.. తమ సంగతి చూస్తానంటూ బెదిరింపు ధోరణిలో ఉంటోన్న అతని వ్యాఖ్యలను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంటే అతని బెయిల్ రద్దు కావడం ఖాయమన్నారు. రాజ్యాంగేతర శక్తిగా.. విజయసాయిరెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఉమ దుయ్యబట్టారు. ట్విట్టర్లో కాకుండా నేరుగా మీడియా ముందుకు రావాలని సవాల్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి సీఎం చంద్రబాబు లేఖ రాస్తే.. వైకాపా నేతలకెందుకు ఉలుకని ప్రశ్నించారు.

2014లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 11,273 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని.. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా 4,546 కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నా వాటి గురించి ప్రతిపక్ష పార్టీ ఒక్కసారి కూడా మాట్లాడలేదని అన్నారు. అవినీతిలో కూరుకుపోయిన వారు పోలవరంపై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అనేక అవార్డులు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పులివెందులకు నీళ్లు ఇచ్చినా వైకాపా అధ్యక్షుడు జగన్ ఏనాడూ స్పందించకపోవడం దారుణమని దేవినేని అన్నారు.

### 30నుంచి

# పాలిసెట్ నిర్వహణ

- పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి
- గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు
- జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.గున్నయ్య



విశాఖపట్నం: ఈ నెల 30న జరగనున్న పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పాలి సెట్-2019)ను ఎటువంటి ఒడిదడుకులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.గున్నయ్య సూచించారు. శనివారం సాయంత్రం కలక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో పాలి సెట్ ఏర్పాట్లపై సమీక్షించారు.

ఈ సందర్భంగా డిఆర్ ఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విశాఖపట్నం, భీమిలి, అనకాపల్లి, నర్సీపట్నం, పాడేరు కేంద్రాలలో 48 సెంటర్లలో 21,017 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారన్నారు. 30వ తేది మంగళవారం ఉదయం 11-00 గంటలనుండి మద్యాహ్నం 1-00 గంట వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులు ఆయా పరీక్షా కేంద్రాలకు గంట ముందుగా అనగా ఉదయం 10 గంటలకు హాజరుకావలసి వుంటుందన్నారు. పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను పగడ్బందీగా నిర్వహించాలని అన్ని కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు ఏర్పాటుచేయాలని టాయిలెట్లు, నిరంతర నీటి సౌకర్యం , పరీక్ష ముగి సేవరకు నిరంతర విద్యుత్తు ను అందించాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలకు ఆర్టిసి బస్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో మొబైల్ హెల్త్ టీమ్ ఒఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రధమచికిత్సా మందులను అందుబాటులో వుంచాలన్నారు. ఫైయింగ్ స్క్వాడ్లు పరీక్షల పర్యవేక్షణ చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో 144 వ సెక్షన్ విధిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయాలన్నారు. ఈ సమావేశంలో జెసి-2 యం వెంకటేశ్వరరావు, కలక్టర్ కార్యాలయ డి. సెక్షన్ సూపరింటెండెంట్ రత్నం, జివియంసి, ట్రాన్స్ కో , విద్యా, వైద్య ఆరోగ్య, ఆర్టీసీ, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



విశాఖలో ఋషికొండ సాయిప్రియ రిసార్ట్స్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో భీమిలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలపై పలు అంశాలను కీలకంగా చర్చించుకున్నారు.

### పోర్ట్ విభాగం ఆధ్వర్యంలో

# క్రికెట్ వేసవి శిక్షణా శిబిరం



విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ పోర్ట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొనాలని అనుకునే చిన్నారుల ఎంపిక ప్రక్రియను పోర్ట్ క్రీడా విభాగం అధికారులు నిర్వహించారు. శనివారం పోర్ట్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఎంపిక కార్యక్రమానికి చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

మొత్తం 240మందిని క్రికెట్‌లో వివిధ విభాగాల కింద శిక్షణా ఇచ్చేందుకు ఎంపిక చేశారు. వీరిలో 50మంది 10ఏళ్ల వయసు లోపు వారిని, 135 మంది 13 మరియు 14 ఏళ్ల లోపు విభాగం కింద, 55 మంది 11 మరియు 12 ఏళ్ల లోపు వారిని విభాగాల కింద శిక్షణా కోసం ఎంపిక చేశారు.

ఈ కార్యక్రమంలో పోర్ట్ క్రీడా అధికారి నాగభూషణం మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎంపిక చేసిన వారికి ఈ నెల 29 నుంచి మే 31 వరకు శిక్షణా ఇవ్వనున్నారు.

# అర్జున అవార్డుకి నలుగురు క్రికెటర్ల పేర్లు సిఫారసు..!

న్యూఢిల్లీ: క్రీడల్లో విశేష ప్రతిభ కనబర్చిన వారికిచ్చే ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డు కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) శనివారం నలుగురు క్రికెటర్ల పేర్లని సిఫారసు చేసింది. ఈ జాబితాలో టీమిండియా ఫాస్ట్ బౌలర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాతో పాటు మహిళల క్రికెట్ జట్టు లెగ్ స్పిన్నర్ పూనమ్ యాదవ్‌కి కూడా చోటు లభించింది. కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ ఏటా క్రీడాకారుల్ని ఈ అర్జున అవార్డుతో సత్కరిస్తుండగా.. 2018లో భారత మహిళల క్రికెట్ జట్టు ఓపెనర్ స్మృతి మంధానాకి అర్జున పురస్కారం దక్కింది.

భారత్ జట్టులోకి 2016లో ఆరంగేట్రం చేసిన జస్‌ప్రీత్ బుమ్రా డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా టీమ్‌లో తనదైన ముద్ర వేశాడు. ఇక 2013లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించిన మహ్మద్ షమీ.. గత ఏడాది కాలంగా అత్యుత్తమ ప్రదర్శనతో జట్టు విజయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాడు. ముఖ్యంగా.. ఇటీవల ఆస్ట్రేలియా గడ్డపై 72 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత్ జట్టు టెస్టు సిరీస్ గెలవడంలో షమీ పాత్ర కీలకం. ఈ ఇద్దరు బౌలర్లు మే 30 నుంచి ఇంగ్లాండ్ వేదికగా ప్రారంభంకానున్న ప్రపంచకప్‌లో భారత్ జట్టుకి ప్రధాన బలమని ఇప్పటికే మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు.

టీమిండియాలోకి 2009లో అరంగేట్రం చేసిన రవీంద్ర జడేజా.. తొలుత స్పిన్నర్‌గా ఆ తర్వాత పరిపూర్ణమైన ఆల్‌రౌండర్‌గా జట్టులో కొనసాగుతున్నాడు. అన్నిటికంటే మించి.. భారత అగ్రశ్రేణి ఫీల్డర్గా ఇప్పటికే ఎన్నోసార్లు ప్రశంసలు అందుకున్నాడు. ఇక గత కొంతకాలంగా భారత మహిళల క్రికెట్ జట్టులో నిలకడగా రాణిస్తున్న పూనమ్ యాదవ్.. ప్రస్తుతం ఐసీసీ ర్యాంకింగ్స్‌లోనూ టాప్-10 బౌలర్‌గా కొనసాగుతోంది.

# పోస్టల్ బ్యాలెట్ ఓటు ఉన్న వారికి అవకాశం కల్పించాలి

### భీమిలి వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్




భీమునిపట్నం : పోస్టల్ బ్యాలెట్ ఓటు ఉన్న వారికి అవకాశం కల్పించాలని భీమిలి వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కె. భాస్కర్‌ను కోరారు. భీమునిపట్నం నియోజక వర్గ వైసిపి పార్టీ ఎం.ఎల్ ఏ అభ్యర్థి అవంతి శ్రీనివాస రావు ఆధ్వర్యం లో పోస్టల్ బ్యాలెట్ సర్వీస్‌కు సంబందించి సర్వీస్ లో ఉన్నటువంటి ఓటరు లైన ఆర్మీ ,బిఎస్ ఎఫ్ ,సి ఆర్. పి ఎఫ్ ,ఎ యర్ ఫోర్స్ , వివిధ విభాగాల్లో ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ సరైన సమయం లో అందించాలని వారందరికి ఓట్ వేసుకునే హక్కుని కలిపించే బాధ్య తను తీసుకుంటామని ఆలోచనతో వారి కుటుంబ సభ్యులు డిఫెన్స్‌కు సంబంధించిన ఎక్స్ ఆర్మీ అసోసియేషన్ మెంబర్స్ అందరు కలిసి జిల్లా కలెక్టర్ కు వినతపత్రం అందజేశారు.

దీనికి స్పందిచి కలెక్టర్ పై హెడ్ క్వార్టర్స్ తో మాట్లాడి అందరికి ఓట్ వేసుకొనే హక్కుని కలిపిస్తామని తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నా దాసు నాయకులు ఎక్స్ ఆర్మీ సభ్యులు కొయ్య గుర్రయ్య రెడ్డి కొయ్య నాగేశ్వర రావు.మాజీ సర్పంచ్ సరగడ రఘునాధ రెడ్డి, కొల్లి కోటేశ్వర రావు కొల్లి కోటిరెడ్డి శ్రీనివాస్, కొండపు కొత్తయ్య రెడ్డి ,కొల్లు రాము నాయుడు రెడ్డి, జీరు ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## సప్లమెంటరీ ఫలితాలకన్నా ముందే...

- రీ వెరిఫికేషన్, కౌంటింగ్ ఫలితాలు వెల్లడిస్తాం
- కలెక్టర్లు ఈ ప్రక్రియ నిరంతరం పర్యవేక్షించాలి
- ఇంటర్ బోర్డు కార్యదర్శి అశోక్ కుమార్



హైదరాబాద్: ఇంటర్ ఫలితాల్లో తలెత్తిన గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో రీవెరిఫికేషన్, రీకౌంటింగ్ కోసం విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి.

దీనిపై ఇంటర్ బోర్డు కార్యదర్శి అశోక్ కుమార్ మీడియాతో మాట్లాడారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్ సజావుగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం.

సప్లిమెంటరీ ఫలితాలకు ముందే రీ వెరిఫికేషన్, రీకౌంటింగ్ ఫలితాలు వెల్లడిస్తాం. ధరణి ప్రాజెక్టుకు ఉపయోగిస్తున్న స్కానర్లను ఇందుకోసం వినియోగిస్తున్నాం. 12 కేంద్రాల్లో రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌లను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించాం. రోజూ రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌పై బులిటెన్ విడుదల చేస్తాం. ఒక్కో కేంద్రంలో 70వేల నుంచి లక్షన్నర జవాబు ప్రతాల రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ చేస్తాం అని వెల్లడించారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com